నేటి దినపత్రిక
సూర్య
శనివారం
2 మార్చి
2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# వైకాపా బాస్ బాలినేనినా? చెవిరెడ్డినా?

## ప్రకాశంపై బాలినేని ఆధిపత్యానికి తెరవేసే యత్నం
## వేదిక కానున్న సిద్ధం సభ
## మీడియాకిచ్చిన సమాచారంలో కనిపించిన బాలినేని పేరు

**సూర్యప్రతినిధి, ఒంగోలు**




ప్రకాశం జిల్లా సమీక్ష సమావేశాల్లో ఎంపీ విజయసాయిరెడ్డి ప్రకాశం జిల్లా బాస్ బాలినేని అని ప్రకటించారు. చెవిరెడ్డి కూడా బాలినేని బాస్‌గా ఉంటారని పేర్కొన్నారు. కానీ నేడు ఎమ్మెల్యే బాలినేని పేరు లేకుండా కార్యక్రమం చేయడం వైకాపాలో పెనుదుమారాన్ని రేపుతుంది. ఒంగోలు లోని ఒక రెస్టారెంట్లో వైకాపా నిర్వహిస్తున్న కార్యక్రమానికి బాలినేని పేరు కానీ అతని ప్రమేయంగానీ లేకపోవడం వైకాపా క్యాడర్‌లో అలజడిని రేకెత్తిస్తోంది. ఈనెల 2న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వి.విజయసాయిరెడ్డి, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ డా. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో రీజియన్ పార్టీ క్యాడర్ సిద్ధం సభ సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నారు. మార్చి 10న నిర్వహించనున్న సిద్ధం సభకు సబంధించి పోస్టర్ లాంచ్ చేయనున్నారు. అయితే ఇప్పటి వరకు బాలినేని ప్రకాశం జిల్లాకు బాస్‌గా ఉంటారని చెప్పినవారు మీడియాకిచ్చిన సమాచారంలో బాలినేని పేరు ప్రస్తావన చేయలేదు. దీంతో బాలినేని, చెవిరెడ్డి మధ్య ఉన్న అఘాతం స్పష్టమవుతుంది. బాలినేని ఆధిపత్యాన్ని ప్రకాశం జిల్లా పైనుంచి తొలగించేందుకే సిద్ధం సభను కేంద్రంగా చేసుకున్నట్లు అర్థమవుతోంది.

# ఫ్లూటు జింక ముందు.. సింహం ముందు కాదు

## జగన్‌రెడ్డి మూర్ఖత్వానికి ఎమ్మెల్యే స్వామి మాస్ కౌంటర్
## బెదిరిస్తే బెదిరే రకం కాదు.. ఇక్కడ ఉన్నది తెలుగుదేశం
## జగన్‌కు ఓటమి భయంతోనే శరత్ అక్రమ అరెస్టు
## అవినీతి ఆరోపణల సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

**సూర్యప్రతినిధి, ఒంగోలు**



బెదిరిస్తే బెదిరే రకంకాము.. ఇక్కడ ఉన్నది టిడిపి.. ఫ్లూటు జింక ముందు ఊదు సింహం ముందు కాదు అంటూ కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి జగన్‌మోహన్‌రెడ్డి ముర్ఖత్వానికి మాస్ కౌంటర్ ఇచ్చారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తనయుడు శరత్ అక్రమ అరెస్టును ఎమ్మెల్యే స్వామి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులను బెదిరిస్తే భయపడతారనుకోవడం జగన్మోహన్‌రెడ్డి మూర్ఖత్వం అని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఎం అందరికీ ఆ మరకలు అంటించాలని చూడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి గా ప్రత్తిపాటి పుల్లారావు పేరు ప్రకటించగానే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అక్రమ అరెస్ట్‌కు తెరలేపడం చూస్తే వైసీపీ ప్రభుత్వం ఓటమి భయంతో ఉందని ప్రజలకు అర్థం అవుతోందన్నారు. మొన్న తాడేపల్లిగూడెంలో జరిగిన టీడీపీ జనసేన జెండా కార్యక్రమం దిగ్విజయం కావడంతో వైసీపీ పార్టీ లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఉండటానికి భయపడుతున్నారని ఎద్దవా చేశారు. వైకాపా ఓటమి అంచున ఉండటంతో ఆ పార్టీలోని వారు వీడిపోతున్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో టీడీపీ జనసేన కూటమి అభ్యర్థులు అఖండ విజయం సాధించడం ఖాయమని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రావడం తథ్యమని తెలియజేశారు.

# పేద విద్యార్థుల ఉజ్వల భవితకు బాటలు

## ఉన్నత విద్యకు 'విద్యాదీవెన' పథకం ఆర్థిక భరోసా
## 'జగనన్న విద్యాదీవెన' నిధులు విడుదల, తల్లుల ఖాతాల్లో నగదు జమ
## లబ్ధిదారులకు బ్యాంకు చెక్కును అందజేసిన కలెక్టర్ దినేష్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ





ఒంగోలు, మేజర్‌న్యూస్: పేద విద్యార్థులకు ఉన్నత విద్యపై భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విద్యాదీవెన పథకాన్ని అమలు చేస్తున్నదని, అందులో బాగంగా జిల్లాలో జగనన్న విద్యా దీవెన పథకం కింద అక్టోబరు-డిసెంబర్ 2023 త్రైమాసికానికి సంబందించి 47,422 మంది విద్యార్థులకు సంబంధించి వారి తల్లులు, విద్యార్థుల జాయింట్ బ్యాంక్ ఖాతాలకు రూ 36.44 కోట్లు నిధులు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రులో నిర్వహించిన జగనన్న విద్యాదీవెనలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో డబ్బులు జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్‌కుమార్, డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి.రమణమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మా నాయక్, డిటిడబ్ల్యుఓ జగన్నాథ రావు, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి అంజనీదేవి, జగనన్న విద్యా దీవెన లబ్ధిదారులు తదితరులు వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో జగనన్న విద్యా దీవెన పథకం కింద అక్టోబరు - డిసెంబర్ 2023 త్రైమాసికానికి సంబంధించి 47,422 మంది విద్యార్థులకు సంబంధించి 36.44 కోట్ల మెగా చెక్కును జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్‌తో కలసి లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జగనన్న విద్యా దీవెన పథకం కింద పాలిటెక్నిక్, ఐటీఐ, డిగ్రీ, తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం ఏత్రైమాసానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే విద్యార్థుల తల్లులు, విద్యార్థుల ఉమ్మడి ఖాతాల్లో నేరుగా జమ చేస్తోందన్నారు. అందులో భాగంగా అక్టోబరు-డిసెంబర్ 2023 త్రైమాసికానికి సంబంధించి జిల్లాలోని 47,422 మంది విద్యార్థులకు సంబంధించి వారి తల్లులు, విద్యార్థుల జాయింట్ బ్యాంక్ ఖాతాలకు రూ. 36.44 కోట్లు నిధులు ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో జిల్లాలో 12,460 మంది ఎస్సీ విద్యార్థులకు గాను రూ.8.54 కోట్లు, 1,107 మంది ఎస్.టి విద్యార్థులజు రూ. 75 లక్షలు, బి.సి విద్యార్థులు 15,774 మంది బిసి విద్యార్థులకు రూ 11.39 కోట్లు, 12,250 మంది ఇబిసి విద్యార్థులకి రూ 11.40 కోట్లు,

మిగతా 3లో



12 లో...

# 'ప్రజాసేవకుడిగా మీతోనే ఉంటా'

## మీకు కష్టం వస్తే తోడుగా ఉంటా
## బాపట్ల నియోజకవర్గ తెదేపా అభ్యర్థి నరేంద్రవర్మ

# చంద్రన్నతోనే రాష్ట్రం అభివృద్ధి

## సైకిల్‌కు ఓట్లు వేసి సైకోని సాగనంపుదాం
## 2వ డివిజన్‌లో 'జనం కోసం జనార్దన్'కు విశేష ప్రజా స్పందన
## ఇంటింటికి మినీ మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేసిన దామచర్ల జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : చంద్రన్నతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని, వచ్చే ఎన్నికల్లో సైకిల్‌కు ఓట్లు వేసి సైకోను ఇంటికి సాగనంపాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ సూచించారు. జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని నగరంలోని 2వ డివిజన్‌లోని కేసరాజుగుంటలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో దామచర్ల మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. చంద్రబాబు ఒక విజన్ ఉన్న

మిగతా 3లో

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ముప్పలనేని లక్ష్మి ప్రత్యేక పూజలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విశ్వహిందూ పరిషత్ సత్సంగ మహిళ ప్రముఖ్ బండ్రెడ్డి రజిని ఆధ్వర్యంలో ముప్పలనేని లక్ష్మి ముఖ్య అతిథిగా బాపట్ల పట్టణం బెస్త పాలెం రామాలయంలో విష్ణు సహస్రనామ పారాయణం, లలితా సహస్రనామ పారాయణ చేసిన అనంతరం హిందూ సంస్కృతి గురించి భక్తులకు, విశ్వహిందూ పరిషత్ సభ్యులకు వివరించారు ముప్పలనేని లక్ష్మి. ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి సేవ చేయటం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు. మహిళా అధ్యక్షురాలు రజిని ముత్తయిదువులకు పండు తాంబూలం,తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులు బుర్లే రత్తయ్య, శివన్నారాయణ, భావనారాయణ, మద్దుల వెంకటేశ్వర్లు, శేషగిరి, అంగలకుదురు నటరాజన్, లలిత, మాలతి, శివ, విజయ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో నరేంద్ర వర్మ ను గెలిపిస్తాం

**- కంకటపాలెం యువత**



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం కంకటపాలెం జరిగిన టీడీపీ యువత సమావేశం మళ్లీ బోయిన గోపీకృష్ణ యాదవ్ అధ్వర్యంలో నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన మొదటి జాబితాలో బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా వేగేశన నరేంద్ర వర్మను ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేసిన టీడీపీ పార్టీ శ్రేణులు.ఈ సందర్భంగా మళ్ళి బోయిన గోపి యాదవ్ మాట్లాడుతూ నరేంద్ర వర్మ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బాపట్ల అభ్యర్థిగా భారీ మెజా రిటీతో విజయం సాధిస్తారు అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బాపట్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రావిపూడి నాగ మల్లేశ్వరవు, సర్పంచ్ వందనం, మాజీ సర్పంచ్ పరమేశ్వరావు, సీతా ఉపేంద్ర, జంగిలి వెంకటేశ్వర్లు, నక్కల వీరారాఘవయ్య, మళ్ళారపు సత్యనారాయణ, ఏలిక వెంకటేశ్వర్లు, కీర్తి లక్ష్మణ జోషప్ పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం

**- ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంపిణీ**



పామూరు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో టిడిపి విజయభావుట ఎగురవేసి అధికారంలోకి రావడం ఖాయం అని టిడిపి నేతలు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని పామూరు, గోపాలపురం, మోట్రావుల పాడు, కంబాలదిన్నె, పడమర కట్టకిందపల్లి గ్రామాలలో బాబు ష్యూరిటి భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బాట్ నమోదు చేసి టిడిపి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, మన్నం రమణయ్య, డోలా శేషాద్రి, డివి మనోహర్, యిర్రి కోటిరెడ్డి, గట్ల కొండారెడ్డి, మన్నే నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం జయించాలంటే విద్య ఒక్కటే ఆయుధం: జిల్లా కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: పేదరికం నుండి బయటపడాలంటే చదువే ఏకైక మార్గ మని గట్టిగా నమ్ముతున్న రాష్ట్ర ప్రభుత్వం పేదింటి పిల్లల ఉన్నతవిద్య కలలను నిజం చేస్తూ జగనన్న విద్యా దీవెన పథకాన్ని అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష అన్నారు. 2023-24 త్రైమాసికానికి సంబంధించిన విద్యా దీవెన నిధులను విద్యార్థులు, తల్లుల సంయుక్త ఖాతాలో నేరుగా జమ చేసే కార్యక్రమం ను కృష్ణ జిల్లా పామర్రు లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించగా, బాపట్ల కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష,జాయింట్ కలెక్టర్ సి హెచ్ శ్రీధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని ఎస్సి, ఎస్టీ, బిసి, ఇ బి సి, ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ మరియు కాపు వర్గాలకు చెందిన 29402 మంది విద్యార్థులకు సంబంధించిన 24 కోట్ల 82 లక్షల రూపాయలను విద్యార్థులు, తల్లుల సంయుక్త ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. పేదరికం నుండి బయటపడేసే సాధనం చదువని గట్టిగా నమ్ముతున్న రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు విద్యారంగం లో వెచ్చించి పలు విప్లవత్మాక మార్పులను తెచ్చిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రపంచంతో పోటీ పడి చదువుకుని తమ తర్వాతి తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి అర్జున్ రావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి జె.రాజ డిబోరా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రకాశం ,వివిధ కాలేజీల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములకు కోస్టల్ ఆక్వా సర్టిఫికెట్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆక్వా కల్చర్ ను సులభతరం చేసేందుకు అసైన్డ్ భూములకు కోస్టల్ ఆదారిటీ సర్టిఫికెట్ ఇస్తున్నట్లు సి ఏ ఏ టెక్నికల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి.శంకరరావు అన్నారు.కర్లపాలెం ఆర్యవైశ్య కల్యాణ మండపంలో కోస్టల్ ఆక్వా కల్చర్ అథారిటీ సవరణ చట్టం 2023 నియమాలు , 2024 పై ఆక్వా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమములో .పి. శంకర్రావు మాట్లాడుతూ సి ఏ ఏ నిభందనలపై ఆక్వారైతులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా అక్వా రైతులు వారి యెక్క చెరువులకు సంభందించిన రిజిస్ట్రేషన్ సులభతరంగా చేసుకొనుటకు సి ఏ ఏ చట్టంలో సవరణలు చేసారని తెలిపారు.దీని వల్ల కరెంట్ సబ్సిడీలు, బ్యాంకు లోన్లు ,రైతులకు ప్రభుత్వ రాయితీలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ పి. సురేష్, ఏ పి ఐ ఐ ఏ టి పి డిప్యుటీ పాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ పి. లక్ష్మణ రావు, ఆక్వారైతు సంఘం అధ్యక్షులు కె.వెంకటేశ్వరావు, రొయ్యల హ్యచరిస్ సంఘ అద్యక్షులు సంజయ్ దాట్ల , ఫిష్ ఏ పి ఐ ఐ ఏ టి పి సీనియర్ కిన్సల్టెంట్ అనంత నగేష్ , మత్స్యశాఖా సిబ్బంది పాల్గొన్నారు.

## వాలీంటర్లుకు సన్మానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామ సచివాలయంలో సేవా మిత్ర ,సేవా వజ్ర ,సేవా రత్న అవార్డులు అందుకొన్న వాలేంటర్లు ను శాలువాతో గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వానికి ,ప్రజలకు వారధిగా పని చేస్తున్న వాలేంటర్లు ను సన్మానించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ చీరాల శ్రీనివాసరెడ్డి ,చీరాల సత్యనారాయణ రెడ్డి ,కార్యదర్శి పద్మావతి, వి ఆర్ ఓ సాంబయ్య ,మచ్చా కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎం వి రాజులోని 5 వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ సలీమూన్, హైదరాబాద్ వలి, ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు ,షేక్ ఇబ్రహీం ,షేక్ జిలాని ,బహదూర్ బాష ,షేక్ బాజి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పిలుస్తుంది రా కదలి రా సభ జయప్రదం చేయాలి: అంజిబాబు



బాపట్ల టౌన్ , మేజర్‌న్యూస్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అరాచకానికి చరమ గీతం పాడండి అంటూ ఓటర్లకు కాంగ్రెస్ నేత గంటా అంజిబాబు సూచనచేశారు.శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొనేపుడి దేవరాజ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం నకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గంటా అంజిబాబు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అరాచకత్వాన్ని మీడియా ముందు ఏండకట్టారు.కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి మత పరమైన అంశాలు పై ఉన్న ధ్యాస నిరుపెడలపై లేదన్నారు.అదేవిధంగా కార్పొరేట్ కంపెనీలు ను పెంచి పోషించడమే పరమ పవిత్రంగా భావించే ప్రధాని నిరోచక్రవర్తి మాదిరి గా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు.దేశంలో రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న రైతులపై బాష్ప వాయువు ను పంపించే ప్రధాని , యోగా కోసం సముద్ర గర్భంలో విన్యాసాలు చేయడం ఏంటని కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటా అంజిబాబు ఏద్దేవా చేశారు. ఇప్పటికీ అయిన ఓటర్లాలారా కాంగ్రెస్ పార్టీ పిలుస్తోంది రా కదలి రా అంటూ సరికొత్త నినాదంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. అలాగే 7వ తేదీన గుంటూరు నగరం నందు రాజధాని కి మద్దతుగా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా ఆధ్వర్యంలో కర్ణాటక డిప్యూటీ సీఎం డి కే శివ కుమార్,మాజీ కేంద్రమంత్రి జే డి శీలం, షేక్ మస్తాన్ వలీ, రఘువీరా రెడ్డి,గిడుగు రుద్రరాజులు భారీ భహిరంగ సమావేశంలో మాట్లాడతారని బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంటా అంజిబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో పట్టణ అధ్యక్షుడు దొనేపూడి దేవరాజ్, పల్లపట్ల శంకర్ రెడ్డి, మైనార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ షేక్. బాజి, పాల్ రాజు,జిల్లా మహిళా అధ్యక్షురాలు దండు రేణుక, చింతా బాబురావు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రశాంతమైన వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే విధంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. మార్చి 01న శుక్రవారం బాపట్ల పట్టణంలోని బాపట్ల జూనియర్ కళాశాల, సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల లోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి పరీక్షా కేంద్రాల చుట్టూ వున్న పరిసరాలను, తీసుకున్న భద్రతా చర్యలు, పరిక్షలు జరుగుతున్న తీరును పరిశీలించినారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపెరింటెండెంట్స్, ఇతర అధికారులు అనుసరించవలసిన నిబంధనలపై పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో బయట వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు ఉండరాదన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 సి.ఆర్.పి.సి. అమలులో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండకూడదన్నారు. తగిన ఎస్కార్ట్ తో ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో ప్రవేశించే విద్యార్థులు, ఇన్విజిలేటర్ లను, ఇతర సిబ్బందిని తరువుగా తనిఖీ చేసి మొబైల్ ఫోన్ లు, స్మార్ట్ వాచ్ లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులకు వారికి కేటాయించిన విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు 1వ తేదీ నుంచి ప్రారంభమైనయని 18వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. బాపట్ల జిల్లాలో మొత్తం 35 పరీక్షా కేంద్రాలలో సుమారు 20,000 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్నాన్నారు. బాపట్ల పట్టణంలో మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు. పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జిరాక్స్ షాపులను, ఇంటర్నెట్ సెంటర్లను నిలుపుదల చేశామన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా పోలీస్ శాఖ నుండి పటిష్ట చర్యలు తీసుకున్నామ న్నారు. బాపట్ల జిల్లా ఎస్పీ తో పాటు ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జున రావు, బాపట్ల టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







# చంద్రన్నతోనే రాష్ట్రం అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి** నాయకుడని, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమన్నారు. సైకిల్‌కు ఓట్లు వేసి సైకోను సాగనంపుదామని దామచర్ల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్, షైక్ కపిల్ బాషా, 2వ డివిజన్ అధ్యక్షులు రాయపాటి బాబురావు, అట్లూరి వెంకటేశ్వర్లు, పాతపంజుల దుర్గమల్లేశ్వరి, పిన్ని వెంకటేశ్వరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశ్చిమ బెంగాల్‌లో మహిళ రక్షణ ప్రశ్నార్థకం

**సిఎం మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేయాలి**

**ప్రకాశం భవనం వద్ద బిజెపి బృందం**

**నిరసనలో యోగయ్య యాదవ్**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పచ్చమ బెంగాల్‌లో సందేశ్ ఖలిలో మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలు, మహిళలపై లైంగిక వేధింపులపై స్పందించని మమతా బెనర్జీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ప్రకాశం జిల్లా బిజెపి ఆధ్వర్యంలో ఒంగోలులోని ప్రకాశం భవనం వద్ద మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలు అరికట్టడంలో మమతా బెనర్జీ పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. తక్షణమే బెంగాల్‌లో లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయాలనీ మమతా బెనర్జీ ప్రభుత్వంలో హిందూ మహిళలకు రక్షణ లేకుండాపోయిందని విమర్శించారు. ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో సందేశ్ ఖలీలో మాఫీయా డాన్ షాజహాన్ షేక్ మహిళలపై ఆకృత్యాలు మహిళల ను లైంగిక వేధింపుల కుగురి చేస్తుంటే సాక్షాత్తూ ముఖ్యమంత్రే ఒక మహిళ అయిఉండి మహిళలకు రక్షణ కల్పించ లేని మమతా బెనర్జీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పచ్చ మ బెంగాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వం లాఅండ్ ఆర్డర్‌ను కాపాడుటలో పూర్తిగా వైఫల్యం చెందింద న్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంటు కన్వీనర్ సెగ్గెం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శులు డి. శివాజీ యాదవ్, కె. నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు తోగాంటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రాయపాటి అజయ్, తిండి నారాయణరెడ్డి, కృష్ణవేణి, మోజెష్, బాలకోటయ్య, బొద్దులూరి ఆంజనేయులు, విజయారావు, సీతారామయ్య, అల్లరి రామయ్య, రాజశేఖర్, దనిశెట్టిరాము, గుర్రం సత్యనారాయణ, గుర్రం సత్యనారాయణ, కాటా రాధాకృష్ణ మూర్తి, దామోదర్, నాయక్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# విజయశ్రీలో రాయితీపై పేదలకు వైద్య సేవలు:డాక్టర్ వెంకటేశ్వర్లు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతీ నెల 1వ తేదీన విజయశ్రీ హాస్పిటల్‌లో రాయితీపై వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ అధినేత డాక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటి, విజయశ్రీ హస్పిటల్ నిర్వాహకులు డా. డి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులోని విజయశ్రీ హస్పిటల్ లో జీర్ణ కోశవ్యాధులపై ఆహారనియమాలు గురించి అవగాహన కల్పించారు. ప్రతీ నెల 1వ తేదీన తెల్లరేషన్ కార్డుదారులకు 50 శాతం రాయితీతో అందించే వైద్య పరీక్షలు 38 మంది ఉపాయోగించుకున్నారు. వీరిలో 62మంది ఒ.పి విభాగంలో రాయితీ పొందారు. దీర్ఘకాలిక అన్న వాహిక, జీర్ణాశయం సమస్యలు ముఖ్యంగా అల్సర్ (పుండు), క్యాన్సరు వ్యాధి నిర్ధారణ పరీక్ష (గ్యాస్ట్రోస్కోపి)ను 22 మంది వినియోగించుకున్నారు. వీరిలో నలుగురికి అల్సర్ జబ్బు ( జీర్ణాశయం, చిన్నప్రేగు)గా నిర్ధారించారు. పెద్ద ప్రేగు దీర్గకాలిక వ్యాధులు, క్యాన్సర్‌కు చేసే కొలనోస్కోపి ఇద్దరకి చేయటం జరిగింది. బ్లెడ్ టెస్టు (ల్యాబ్) కొరకు 38 మంది వినియోగించుకొన్నారు.

**ఒ.పి విభాగంలో రాయితీ గ్యాస్ట్రోస్కోపి విభాగంలో రాయితీ :** 9,300, గ్యాస్ట్రోస్కోపి విభాగంలో రాయితీ 24,200, కొలనోస్పొపి విభాగంలో రాయితీ 4000, బ్లెడ్‌టెస్టలు (ల్యాబ్) రాయితీ 22,800 ఇవ్వడం జరిగిందన్నారు. మొత్తం రాయితీ రూ 60,300 రూపాయలు ఈ క్యాంపులో రాయితీ పొందడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతీ నెల 1వ తేదీన సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**అందించే వివిధ వైద్య సేవలు...**

1. ప్రతి నెల 1వ తారీఖున తెల్లరేషన్ కార్డు దారులకు 50 శాతం రాయితీ
2.వికలాంగులకు ప్రతి రోజు (గుర్తింపుకార్డు చూయించి) 50 శాతం రాయితీ
3. ప్రతి నెల 2వ శనివారం హెపటైటిస్ బి.సి. వ్యాధులకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు 4. హెపటైటిస్ బి వ్యాక్సిన్ రాయితీపై వేయబడును.

# పేద విద్యార్థుల ఉజ్వల భవితకు బాటలు

**మొదటి పేజీ తరువాయి**

3,006 మంది ముస్లిం మైనారిటీ విద్యార్థులకు రూ. 2.10 కోట్లు, 2,768 మంది కాపు విద్యార్థులకి రూ. 2.20 కోట్లు, 57 మంది క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులకి రూ. 5.27 లక్షలు, వెరశి మొత్తం 47,422 మంది విద్యార్థులు, 42,797 మంది తల్లులకు చెందిన ఉమ్మడి బ్యాంకు ఖాతాల్లో 36.44 కోట్ల రూపాయలు సొమ్ము ప్రభుత్వం జమచేసిందన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యపై భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన పథకాన్ని అమలు చేయడంతో పదవతరగతి, ఇంటర్మీడియట్‌తో చదువు ఆపేసే విద్యార్థుల సంఖ్య కూడా తగ్గిందన్నారు. ఎస్.సి., ఎస్.టి., బి.సి,ఈ బీసీ, మైనారిటీ, కాపు పేద వర్గాల పిల్లలకు అమలు చేస్తున్న జగనన్న విద్యా దీవెన పథకాన్ని ఆయా వర్గాల పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్, విద్యార్థులకు సూచించారు.

# హింస లేని సమాజం కోసం ఉద్యమించాలి

**– ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు –**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హింసలేని సమాజం కోసం, సమాన హక్కుల సాధన కోసం ఉద్యమించాలని విస్తృతంగా సభలు, సమావేశాలు, ప్రదర్శనలు నిర్వహించాలని ఐద్వా జిల్లా కమిటీ సమావేశం తీర్మానించింది. శుక్రవారం ఐద్వా జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి యన్.మాలతి అధ్యక్షతవహించారు. జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి సమావేశ నిర్ణయాలను వివరిస్తూ కార్మిక, ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని జిల్లాలోని అన్ని ముఖ్య కేంద్రాలలో మార్చి1నుండి 15వ తేదీ వరకు అనేక కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. మహిళా హక్కులకు, చట్టాలకు బంగం కలిగిస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలని విస్తృత ప్రచారం చేస్తామని తెలిపారు. మార్చి 12న ఐద్వా వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జిల్లా లో ఐద్వా కమిటీలు ఉన్న ప్రతి చోట ఐద్వా పతాకాలు ఆవిష్కరణ చేయనున్నట్టు తెలిపారు. మార్చి 19న మహిళా ఉద్యమ నేత, పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా మహిళా మ్యానిఫెస్టో (ప్రణాళిక)ని మహిళలు లోకి తీసుకు వెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఐద్వా నాయకురాలు ఎస్‌కే నాగూర్ బి, జి.ఆదిలక్ష్మి, కే. రాజేశ్వరి, ఎస్.కె.బషీర, బి. గోవిందమ్మ పాల్గొన్నారు.

# బాపట్ల పార్లమెంట్ సీటును మాదిగలకు కేటాయించాలి: సుజన్ మాదిగ



ఒంగోలు, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంటు సీటును మాదిగలకే కేటాయించాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేద్కర్ భవనంలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బాపట్ల పార్లమెంట్ సీటును మాదిగలకే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నాలుగు పార్లమెంటు స్థానాలు ఉంటే, కేవలం ఒకటి కూడా మాదిగలకు కేటాయించడం లేదని, ఈసారి తప్పనిసరిగా బాపట్ల పార్లమెంటు సీటు మాదిగలకే కేటాయించాలని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు జనాభా దామాషా ప్రకారం మాదిగలకు టికెట్లు కేటాయించాలని, లేనిపక్షంలో తప్పనిసరిగా ఏ రాజకీయ పార్టీ అయితే సీట్ల పంపిణీ విషయంలో మాదిగలకు అన్యాయం చేస్తుందో, ఆ రాజకీయ పార్టీని మాదిగలు వ్యతిరేకించవలసి వస్తుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి ఒంగోలు నియోజక వర్గం ఇన్చార్జ్ మంద సుధాకర్ మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంతనూతలపాడు ఇంచార్జ్ కావూరి జయకుమార్ మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఒంగోలు నగర అధ్యక్షులు గద్దల విల్సన్ మాదిగ, శేఖర్ మాదిగ, సాంత్వన సేవా సమితి అధ్యక్షులు జయ కుమార్ పాల్గొన్నారు.

# కలెక్టర్ ఉత్తర్వులు బేఖాతర్...!!

**గాడి తప్పిన పంచాయితీ కార్యదర్శులు – దిద్దుబాటులో ఎంపీపీ**

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : ఈదుముడి పంచాయతీ కార్యదర్శి ఎం. బెనహరి అవినీతి ఆరోపణలపై జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ సుమారు 30 రోజులైనా పంచాయతీ రికార్డులను ఆస్థానంలో డిప్టేషన్‌పై వెళ్లిన కార్యదర్శులకు రికార్డులు అప్పగించకుండా ఆ ఉత్తరాలను బేఖాతర్ చేసిన కార్యదర్శిపై గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికే బెనహరిపై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు నాగులప్పలపాడు ఎం.పీ.పీ. నల్లమలపు అంజమ్మ ఈదిముడి గ్రామ కార్యదర్శిగా తిమ్మసముద్రం పంచాయతీ కార్యదర్శి వెంకటరమణను నియమించారు. అయితే బెనహర్ కలెక్టర్ ఉత్తర్వులు పట్ల నిర్లక్ష్యం వహించి నేటికీ విధులు అప్పగించలేదు.

**గాడి తప్పిన కార్యదర్శులు....**

ఉప్పుగుండూరు పంచాయతీ కార్యదర్శి అవినీతి ఆరోపణలపై శుక్రవారం నాడు జిల్లా ఉన్నత అధికారులు విచారణ చేపట్టారు. ఇప్పటికే ఈదుమూడి కార్యదర్శిగా పనిచేసిన బెనహర్ ను జిల్లా కలెక్టర్ బదిలీ వేటు వేశారు. ఇలా మండలంలోని అనేక గ్రామపంచాయతీలో కార్యదర్శులు చేతివాటం ప్రదర్శించడంతో ఆ పంచాయతీల్లో అవినీతి పెరిగిపోయింది. డి.పి.ఓ. కార్యాలయానికి అనేక ఫిర్యాదులు అందిన నేటికి ఆ ఫిర్యాదులు విచారణలోనే కొనసాగటం గ్రామస్తులు మరింత ఆందోళన కలిగిస్తుంది.

**దిద్దుబాటులో ఎంపీపీ...**

ఈడుముడి, ఉప్పుగుండూరు ఇంకా కొన్ని గ్రామపంచాయతీలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న కార్యదర్శులను తొలగిస్తూ స్థానిక ఎం.పీ.పీ. అంజమ్మ దిద్దుబాటు చర్యలు చేపట్టారు. వి. ప్రవీణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శులు కల్లగుంట, ఓమ్మివరం పంచాయతీలకు నియమించారు. ఐ. చంద్రశేఖర్ పంచాయతీ కార్యదర్శిని తిమ్మసముద్రం ఎం. ముప్పాళ్ళ పంచాయతీలు కేటాయించారు. బి. వెంకటరమణ కార్యదర్శినీ ఈదుముడి, ఉప్పుగుండూరు, మట్టికుంట గ్రామాలకు కేటాయించారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి రావాలని ఆమె ఆదేశించారు.

## టీడీపీలో చేరిన వైసీపీ శ్రేణులు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.మాజీ మంత్రి, టిడిపి పొలిటి బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు సమక్షంలో శుక్రవారం టిడిపిలో చేరారు.వారికి ఆనందబాబు పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు.అన్నే వేణు, జంపని పసి,తురుమెళ్ళ ప్రవీణ్ జల్లి సుదర్శన్,జల్లి ఆనంద్ తొ పాటు మరో పది కుటుంబాల వారు పార్టీలో చేరారు.కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ స్థాయి టిడిపి అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్,దేశం పార్టీ మండల అధ్యక్షుడు దండే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా మండలం లోని రామాంజనేయపురం గ్రామానికి చెందిన దాసరి ప్రసాదు,గోపి అన్నదమ్ములు ఇరువురు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుంచాల గోపి ఇటీవల మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే సూరేపల్లి గ్రామంలో గుర్రాల వీరరాఘవమ్మ ఇటీవల కాలం చేయగా వారి చిత్రపటానికి పూలమాల లు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట మండల నాయకులు గ్రామ నాయకులు, టిడిపి కార్యకర్తలు ఉన్నారు.

## సెయింట్ ఆన్స్ విద్యార్థుల విజయ కేతనం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలో గల సెయింట్ ఆన్స కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ బిటెక్ విద్యార్థులు వాలీబాల్‌లో ప్రతిభ కనబరచి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్బంగా కాలేజ్ సెక్రటరీ వనమా రామకృష్ణా రావు మాట్లాడుతూ నరసరావుపేటలోని ఈశ్వరి కాలేజీలో నిర్వహించిన ఈశ్వరి 2024 జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో కళాశాల విద్యార్థులు ఫైనల్ మ్యాచ్ నందు వరుస సెట్లలో విజయం సాధించి విన్నర్స్‌గా నిలిచినట్లు తెలిపారు.

## ఎంపీ మోపిదేవిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్సై



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం చోడయపాలెం పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా గారపాటి రాజ్యలక్ష్మి బాధ్య తలు చేపట్టి శుక్రవారం రాజ్య సభ సభ్యులు మోపిదేవి వెంకటరమణా రావును మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో సమాజానికి వ్యతిరేకంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావర ణంలో మెలగడానికి పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు.

# జల్ జీవన్ మిషన్ నిధులతో రక్షిత తాగునీరు





- రూ 8 కోట్ల అభివృద్ధి పథకానికి శంకుస్థాపన
- గ్రామాలలో తాగునీటికై పైపు లైన్ నిర్మాణం

రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పలు తాగునీటి పథకాలను అందిస్తుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ రావు అన్నారు. మండలంలోని గంగిడిపాలెం పంచాయతీ పరిధిలో గల మృత్యుంజయవారిపాలెం గ్రామంలో శుక్రవారం 8 కోట్ల వ్యయంతో 32 గ్రామాలకు జల జీవన్ మిషన్ ద్వారా నిర్మిస్తున్న వాటర్ పైపు లైన్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించాలనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రతి కుటుంబానికి రక్షిత తాగునీరు అందించాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జల్‌జీవన్ మిషన్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఇంటింటికి కుళాయి కనెక్షన్‌ను ఇవ్వడం జరుగుతోందన్నారు. జల్‌జీవన్ మిషన్ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. గ్రామాలలో తాగునీరు అందించి ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడాలన్నారు. నీరు వృథా కాకుండా సంరక్షించి భావితరాలకు నీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామీణ నీటి మౌలిక సదుపాయాలలో ప్రణాళిక రూపకల్పన, అమలుకు ప్రజలను, కమ్యూనిటీలను సమీకరించి భాగస్వాములు చేయడంలో ఈఎస్ఏలు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్లంబింగ్, విద్యుదీకరణ, నీటి నాణ్యత యాజమాన్యం, నీటి శుద్ధీకరణ, నిర్మాణం, నిర్వహణలకు అవసరమైన నైపుణ్యాలను కలిగిన మానవ వనరులను మెరుగుపరచాలన్నారు. సురక్షిత మంచినీటి అవసరం, లబ్ధిదారుల భాగస్వామ్యం అంశాల గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను సకాలంలో అధిగమించడానికి ఇంప్లిమెంటేషన్ సపోర్ట్ ఏజెన్సీలు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలన్నారు. సురక్షిత మంచినీటి కుళాయిలను మొదట అన్ని గ్రామాల్లో గల సామాజిక భవనాలకు, పాఠశాలలకు, పంచాయతీ, అంగన్వాడీ భవనాలకు, ఆరోగ్య కేంద్రాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లాలో జలశక్తి అభియాన్ పథకం కింద నీటి సంరక్షణ పనులు చేపట్టి ఉపాధి కూలీలకు పనులు, పనిదినాలు కల్పిం చడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి సురక్షిత మంచినీటి కుళాయిని ఏర్పాటు చేసి జల్‌జీవన్ పథకం విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఈవోపీఆర్డి కె ఎస్ మల్లికార్జున రావు, గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి విజయ్ కుమార్, జూనియర్ ఇంజనీర్ బి గోపాలకృష్ణ, రేపల్లె రూరల్ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె వెంకయ్య బాబు, మేడికొండ సుధాకర్ చంద్రహాసన రావు, గ్రామ సర్పంచి శివాజీ, భాను కోటి, తలసిల శ్రీనివాసరావు, నియోజకవర్గం అధ్యక్షులు మండల అంజయ్య, ఎంపీటీసీ సభ్యులు వివిధ పంచాయతీ సర్పంచ్ లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాదిగల అమరవీరుల దినోత్సవం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ మాదిగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గిద్దలూరులోని స్థానిక ఎమ్మార్పీఎస్ ఆఫీసు ఆవరణంలో మాదిగ వీరులకు ఘనంగా నివాళులర్పించి స్మరణ చేసుకోవడం జరిగింది ఎస్సీ వర్గీకరణ సాధనలో 20 మంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు చనిపోయారని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఎంఈఎఫ్ ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాదిగ, కొండేపోగు దేవ ప్రభాకర్ మాదిగ, గుర్రం బాబురావు మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు ధనరాజు గిద్దలూరు మండల అధ్యక్షులు కొమ్మునూరి వెంకటేశు బొప్పూరి ప్రసాదు, మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండేపోగు విజయకుమార్ పాల్గొని మాదిగల చిరకాల స్వప్నం వర్గీకరణ త్వరలో జరుగుతుందని జాతి పట్ల అంకితభావంతో పనిచేసి తమ సమయాన్ని ప్రాణాలను త్యాగం చేసిన అందులో సమిధులైనటువంటి సురేంద్ర మాదిగ ప్రభాకర్ మాదిగ, ప్రకాష్ భారతక్క మొదలగువారిని జ్ఞాపకం చేసుకొని వారి ఆశయ సాధనకై వర్గీకరణ త్వరలో వస్తుందని ఆశిస్తూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో రేపు అద్దంకిలో జరిగేటటువంటి సభకు జిల్లా నుంచి తరలిరావాలని అదేవిధంగా ఈ నెల 9న అమరావతిలో వికలాంగుల సభలో రాష్ట్రమంతా పాల్గొని సభను జయప్రదం చేయాలని నాయకులు కోరి ఉన్నారు.

# ఎంపీపీ మూడమంచును కలిసిన వైసీపి ఇంచార్జి దద్దాల



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లును కనిగిరి నియోజకవర్గం వైసీపి ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం స్థానిక ఎంపిపి కార్యాలయంలో మూడమంచును కలిసిన దద్దాల వైసీపి అధిష్ఠానం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దీవెనలు మాజీమంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకుల సహకారంతో కనిగిరి నియోజకవర్గ వైసీపి ఇంచార్జిగా సామాన్య కుటుంబానికి చెందిన నన్ను నియమించినట్లు తనకు సహకరించి తనవల్ల ఏవైనా పొరపాట్లు జరిగిఉంటే మరచిపోయి నన్ను కుటుంబసభ్యుడుగా భావించి తనగెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేసి భారీ మెజారిటీ సాధించిపెట్టాలని కోరారు. అనంతరం ఎంపిపి మూడమంచు ఇంచార్జి డాక్టర్ దద్దాలను పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, కనిగిరి జడ్పీటిసి మడతల కస్తూరిరెడ్డి, వైస్ ఎంపిపి భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, వైసిపి మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి, మండల వైసీపి అధ్యక్షుడు బి.వెంకటయ్య, జెసిఎస్ కన్వీనర్ బి.తిరుపతిరెడ్డి, నాయకులు బత్తుల శ్రీనివాసులు, పెరుగు సుబ్బరామయ్య, మద్దిశెట్టి నరసింహ, హ్యూమన్ రైట్స్ షేక్ గౌస్ బాషా, పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు ఉన్నారు.

# జగనన్న సురక్షను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని విటలా పురం గ్రామంలో జగనన్న సురక్ష రెండో విడత, కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జిల్లా సర్పంచ్ సంగం ఉపా అధ్యక్షులు మారం ఇంద్ర సేనా రెడ్డీ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ జగనన్న సురక్ష కార్యక్రమం ఉపయోగించుకోవాలి అని ప్రజలకు తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు పొందుతారని ఆయన అన్నారు. తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఖాదర్ మస్తాన్ బి.పవన్ కుమార్, ఆశా వర్కర్లు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంఖారావం సభాస్థలిని పరిశీలించిన ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన శంఖారావం యాత్ర 5న పామూరులో జరుగుతున్న నేపథ్యంలో సభస్థలాన్ని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పరిశీలించారు. పట్టణంలోని కందుకూరు రోడ్డులోని ఎన్‌హెచ్ 565 దగ్గరలో జరుగు శంఖారావం సభాస్థలి ఏర్పాట్లను టిడిపి నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని శంఖారావం యాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉగ్ర పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బొల్లా నరసింహారావు, గుంటుపల్లి దశరథ రాములు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## పటిష్ట భద్రత మధ్య ఇంటర్ పరీక్షలు

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో శుక్రవారం ఇంటర్మీడియట్ పరీక్షలు పటిష్ట భద్రత నడుమ,ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి.మొదటి సంవత్సరం విద్యార్థులు164 మంది పరీక్ష వ్రాయవలసి ఉండగా వారిలో 15 మంది గైర్హాజరయ్యారు.149 మంది పరీక్ష వ్రాశారు. మొదటి రోజున జనరల్ కోర్స్ కు సంబంధించి తెలుగు-సంస్కృ తం ఒకేషనల్ కోర్సులో జనరల్ ఫౌండేషన్ కోర్సు పరీక్ష జరిగింది. పరీక్ష కేంద్రం పరిధిలో 144 సెక్షన్ విధించారు. పకడ్బ ందీగా పోలీసు బందోస్తు ఏర్పాటు చేశారు.

## గెలిచే దిశగా దగ్గుమళ్ళ ప్రసాదరావు



బాపట్ల,మేజర్‌న్యూస్: బాపట్ల తెలుగుదేశం పార్టీ లో పార్లమెంట్ స్థానం స్థానికు లకు కేటాయిం చడం లో జాప్యం ఏమిటో అని పార్టీ కార్యకర్తలు గుసగుసలు మొదల య్యింది. గెలిచే దిశగా దగ్గుమళ్ళ ప్రసాదరావు ఇప్పటికే తన క్యాడర్ ను బాపట్లలో పటిష్టం చేసే దిశగా పావులు వేస్తే ఆయనకు పార్టీ నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడం ఆయన అభిమానుల్లో ఒకింత నిరుత్సాహం లేకపోలేదు. స్థానికుడు, విద్యావంతుడు, పారిశ్రామికవేత్త అయినా ప్రసాదరావు పార్లమెంట్ అభివృద్ధి చేస్తారనే ధీమాతో బాపట్ల పార్లమెంట్ ప్రజలు వేచిచుస్తున్నారు. బాపట్ల లో అనతి కాలంలో ప్రజల మనసు చూరగొన్న వ్యక్తి దగ్గుమళ్ళ ప్రసాదరావు. తనదైన శైలిలో బాపట్ల లో పార్టీని బలోపేతం చేసి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయ ఆరంగ్రేటం చేసిన ప్రసాదరావు చంద్రబాబుకు వున్నా విజన్ చూసి తాను కూడా ప్రజలకు తనకున్న పరిధిలో అభివృద్ధి చేసి తాను పుట్టిన నేలతల్లి ఋణం తీర్చుకోవాలని దృఢ మైన కోరిక తీరే సమయం కోసం ఎదురుచూడక తప్పడం లేదు.

## సీఎం జగన్ బెయిల్ రద్దు చేసి అరెస్ట్ చేయాలి

**-సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి.**



భట్టిప్రోలు,మెజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బెయిల్ ను రద్దుచేసి అరెస్టు చేయాలని సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి వేల్పూరి శ్రీనివా సరావు అన్నారు.శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ 40 దాకా సిబిఐ,ఈడి,అవినీతి కేసుల్లో ముద్దాయి గా ఉన్న జగన్ బెయిల్ ను రాష్ట్ర ప్రజల రక్షణ కోసం రద్దు చేయాలని కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు సిబిఐ డైరెక్టర్ కు,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కి రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గమునకు రక్షణ లేదని,జగన్ సోదరి షర్మిల,సునీత లు కూడా జగన్ పాలన రాక్షస పాలన అని పేర్కొన్నారని శ్రీనివాసరావు గుర్తుచేశారు.నిత్యం పనికి రాని లేఖలు రాసే,కాపులకు అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేని ముద్రగడ పద్మనాభం, చేగొండి హరిరా మ జోగయ్య లు కూడా రాష్ట్ర సంక్షేమం కోసం జగన్ ను అరెస్ట్ చేయాలని కనీసం ఒక్కసారి అయినా లేఖలు వ్రాయాలని విజ్ఞప్తి చేశారు.నియంత సిఎం గా ఉంటే వివేకానందరెడ్డి హత్య కేసులో ముద్దాయిలకు రక్షణ అసాధ్యమ ని పేర్కొ న్నారు.కావున చట్టం అందరికీ సమా నం,అదే విధంగా అందరికి సమాన రక్షణ అనే రాజ్యాంగ సూత్రాన్ని పాటించాలని అని శ్రీనివాసరావు గుర్తు చేశారు.

## నాడు-నేడు పనులు పరిశీలించిన కదిరిపార్థసారథి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నత పాఠ శాలలో నాడు నేడు పథకం కింద చేపడు తున్న పనులను శుక్రవారం కదిరిబాబురావు విద్యాసం స్థల సెక్రటరీ కరస్పాం డెంట్ కదిరిపార్థసారథి అధికారుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణం పూర్తి చేసిన మరుగుదొడ్లకు సంభందించి మిగతా పనులను పూర్తిచేసి ఉపయోగంలో తీసుకురావాలని సూచించి పాఠ శాల స్టేజి ఆధునీకరణ పనులను పరిశీలి ంచారు. అనం తరం మాట్లాడుతూ పాఠశాలకు నాడు నేడు పథకం కింద మంజూరైన నిధులను విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా త్వరితగతిన నాణ్యతాయుతంగా పూర్తిచేయాలని తెలిపి చేపడుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్ర మం లో కదిరి పార్థసారథి, పాఠశాల ప్రధానోపాధ్యా యు డు తిరపతయ్య, జెఇ ప్రకాష్, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్న వ్యక్తి జగనన్న



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం ముఖ్యమంత్రి జగనన్న శ్రమిస్తున్నారని రేపల్లె వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఈవూరి గణేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలో గల మోర్ల వారి పాలెం పంచాయితీ తురకపాలెం లో ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకుని ఇంకా మరింత అభివృద్ధి కొరకు రానున్న ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని రెండో పర్యాయం ముఖ్యమంత్రి గా ఎంపిక చేసుకోవడానికి అందరం నిరంతరం శ్రమించాలని తద్వారా నియోజకవర్గంలో తనను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం డాక్టర్ గణేష్ మాట్లాడుతూ భారతదేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని సంక్షేమ పథకాలు అమలు పరచడం లేదని ప్రతి పేద వాడిని ధనవంతులుగా తీర్చిదిద్దడమే జగనన్న ముఖ్య ఉద్దేశం అన్నారు. అందులో భాగంగానే రైతన్నలకు అండగా ఉండేందుకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి దుక్కి దున్నిన నాటి నుంచి పండించిన పంటను అమ్ముకునే వరకు వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలు ఇస్తూ వారి ఆర్థిక స్థితి మెరుగు కొరకు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు రైతు భరోసా ఏర్పాటు చేసి రైతులకు చేయూతనం దిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా గత ప్రభుత్వం పెన్షన్ తీసుకుంటున్న అవ్వ తాతలను అవమానప రిస్తూ పంచాయతీ కార్యాలయాలు చుట్టూ తిప్పుకునే వారని నేడు అలాంటిదేమీ లేకుండా వాలంటరీ వ్యవస్థ ద్వారా పెన్షన్ సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వస్తున్నాయని ఇంతటి సంక్షేమ పాలన అందిస్తున్న జగన్ అన్నను ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రి చేసుకుంటే అందరి జీవితాలలో వెలుగులు విరజిమ్ము తాయని ఆయన అన్నారు. ఇవే కాకుండా తనకు ఓటు వేసిన వేయకపోయినా కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేశవతి ఈవూరి,గ్రామ సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మి సోమశేఖర్, నియోజకవర్గం సర్పంచుల ఫోరం అధ్యక్షులు మండలి అంజయ్య, గుడికాయలంక విశ్వేశ్వరం అల్లపర్రు పంచాయతీ సర్పంచులు యరగల శ్రీనివాసరావు, కర్రీ శివమల్లేశ్వ రరావు, అల్లపర్తి రమణ, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గీతా యంగ్ సైంటిస్ట్ విశ్వనాథన్ సైన్స్ టాలెంట్ టెస్ట్



పిట్టలవాని పాలెం, మేజర్‌న్యూస్: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గీతా యంగ్ సైంటిస్ట్ విశ్వనాథన్ సైన్స్ టాలెంట్ టెస్ట్ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగాగీతా సైంటిస్ట్ అకాడమీ వారు ఆన్లైన్లో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈఆన్లైన్ పరీక్షలు పిట్టలవానిపాలెం మండలంలోని చందోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఆరవ తరగతి నుండి 8వ తరగతి వరకు జూనియర్లుగా 8 నుండి పదవ తరగతి వరకు సీనియర్లుగా పరిగణించడమైనది. ఈ జూనియర్స్ కేటగిరీలో ఆరవ తరగతి విద్యార్థులు పిట్టలవానిపాలెం మండలం స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు సంపాదించారు. వీరుచందోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆరవ తరగతి చదువుతున్న ఆర్లగడ్డ మాలిక, ప్రథమ బహుమతి, సయ్యద్ నౌహిన్ ద్వితీయ బహుమతి సాధించారు. సీనియర్స్ విభాగంలో షేక్ అబ్దుల్ రెహాన్ 9వ తరగతి విద్యార్థి ద్వితీయ బహుమతి సాధించారు.ఈ బహుమతులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల చందోలు ప్రధాన ఉపాధ్యాయులు కొల్లిపర మురళీధర్ రావు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగి నది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భూఅక్రమ పట్టాలు రద్దు చేయాలని రైతుల వినతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పుల్లగూరపల్లి పంచాయితీ పరిధిలో గుంతచెన్నంపల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 234కు సంభందించి ఇటీవల గ్రామానికి సంబంధం లేని వ్యక్తి అక్రమంగా పట్టాలు పొందినట్లు వాటిని రద్దుచేసి గతంలో ప్రభుత్వం ఇచ్చిన పట్టాదారు రైతులకు న్యాయం చేయాలని గుంతచెన్నంపల్లి గ్రామస్థులు పలువురు శుక్రవారం స్థానిక డిప్యూటీ తహశీల్దార్ షలోమకు పిర్యాదు చేశారు. గ్రామానికి సంబంధంలేని యస్.చిట్టిబాబు అనువ్యక్తి గతంలో సిఎస్ పురంలో మీసేవ కేంద్రాన్ని నిర్వహించిన అనుభవంతో పలుకుబడిని ఉపయోగించి తమపూర్వీకులకు ప్రభుత్వం ద్వారా సంక్రమించిన సర్వేనెంబర్ 234లో భూములకు అక్రమపట్టాలు సృష్టించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు రెవెన్యూ అధికారులు విచారించి అక్రమంగా పట్టాలు పొందిన భూముల పట్టాలు రద్దుచేయాలని అంతేకాకుండా చిట్టిబాబు స్వగ్రామం తిరుపతిజిల్లా రేణిగుంట అని ఒకోప్రాంతంలో ఒకొక్కపేరుతో అక్రమంగా పట్టాలు చేయించుకుంటున్నట్లు అధికారులు పూర్తి విచారణ జరిపి అతనిమీద చట్టపరమైన చర్యలు తీసుకుని గ్రామస్థులకు రైతులకు న్యాయం చేయాలని కోరుతూ డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# వెలిగండ్ల గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బాబు సూపర్ సిక్సర్ కార్యక్రమం కనిగిరి టీడీపీ అభ్యర్థి, మాజీ శాసనసభ్యులు డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలు మేరకు, వెలిగండ్ల గ్రామంలో 51వ బూత్ 51వ కన్వీనర్, జిల్లా టిడిపి ఏసి సెల్ అధికార ప్రతినిధి బియద్దనపూడి సలోమన్ రాజు ఆధ్వర్యంలో బాబు సూపర్ సిక్స్, కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలకల వెంకటేశ్వర రెడ్డి యంపిటిసి, యూనిట్ ఇంచార్జ్ బొబ్బ తిరుపతి రెడ్డి, సుబ్రమణ్యం, పంతగాని నారాయణ, బాలయ్య పాల్గొన్నారు. మండలంలోని రాళ్లపల్లి నాగుల వరం కొతాలపల్లి రామలింగాపురం రామగోపాల్ పురం మొగులూరు తదితర గ్రామాల్లో కూడా బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో స్థానిక తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు ఇంటింటికి తిరిగి కార్డులను పంపిణీ చేశారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు



కొండపి, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ పరీక్షలు తొలి రోజు ప్రశాంతంగా జరిగిన్నట్లు పరీక్షల ముఖ్య నిర్వహణధికారి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు పరీక్ష రాశారు. ఈ సందర్బంగా తెలుగు, సంస్కృతం జరిగిన్నట్లు వెంక టేశ్వర్లు తెలిపారు. 4 కళాశాలల నుంచి మొత్తం 315 మంది విద్యా ర్థులకు గాను, 16 మంది గైర్హాజరైన్నట్లు పరీక్షల ముఖ్య నిర్వహ ణాధికారి చెప్పారు. కొండపి ప్రభుత్వ జూనియర్ కళ్ళశాలతో పాటు, స్థానిక చాణక్య జూనియర్ కాలేజ్, గురుకుల కళ్ళశాల, కె.ఉప్పలపాడు మహిళా జూనియర్ కళాశాల నుంచి విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

## పొగాకు బ్యార్నీ దగ్ధం

**- రూ.5లక్షలు ఆస్థి నష్టం**



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని రామలింగాపురం గ్రామంలో పొగా కు బ్యార్నీ దగ్ధమై సుమారు ఐదు లక్షల నష్టపోయారు. వెలిగండ్ల గ్రామానికి చెందిన అని శెట్టి వెంకటేశ్వర్లు పేరు మీద ఉన్న పొగాకు క్యూరింగ్‌లో ఉండ గా ఆకు గొట్టంపై పడి పూర్తిగా దగ్ధమైం ది. పక్కనే ఉన్న బ్యార్నీ పాక్షికంగా కాలిపోయింది.

## ఇళ్ల పట్టాలు పంపిణీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నివాస స్థలాలు లేని పేదలకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో 1392 రిజిస్ట్రేషన్ పత్రాలను ఎంపీడీఓ లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాల్లో భాగంగా ఇల్లులేని పేదలకు ఉచితంగా నివాస స్థలాలు అందజేసి నట్లు ఆమె తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ వీరయ్య మాట్లాడుతూ లబ్ధిదారుల పేరుమీద స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించారని ఆ పత్రాలను బ్యాంకులో పెట్టుకొని రుణా లు పొందవచ్చని తెలిపారు. లబ్ధిదారులు రెండేళ్ల లోపు సొంత ఇంటిని నిర్మించు కోని ఎడల పట్టాలను రద్దు చేసే అవ కాశం ప్రభుత్వానికి ఉంటుందని ఆయ న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాయిల మస్తానమ్మ, రెవెన్యూ అధికా రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్‌ను కలిసిన ఎస్ఐ బాజిరెడ్డి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త, కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌ను ఉలవపాడు ఎస్ఐ ఏ.బాజిరెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు.

# లోకేష్ శంఖారావం సభను విజయవంతం చేయాలి

## - టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల





గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నంద్యాల రోడ్డులోని శ్రీచీతిరాల కళ్యాణ మండపంలో గిద్దలూరు నియోజక వర్గంలోని తెలుగు దేశం పార్టీ నాయకులతో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంఖారావం కార్యక్రమలో భాగంగా ఈ నెల 3వ తేదీన అనగా ఆదివారం నాడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గిద్దలూరులోని తెలుగుదేశం క్లస్టర్, యూనిట్, బూత్, కుటుంబ సాధికార సారధులు, ముఖ్య నాయకులతో సమావేశం కానున్నారన్నారు. ఈ సభకు గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం నుండి భారీ సంఖ్యలో తెలుగుదేశం శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు. శంఖారావం కార్యక్రమం గిద్దలూరు పట్టణంలోని ఒంగోలు రోడ్డులోని హెచ్‌పి పెట్రోల్ పక్కన సభా ప్రాంగణం ఏర్పాటు చేస్తున్నట్లు, 3వ తేదీ ఉదయం 10.00లకు రోడ్డు మార్గం ద్వారా లోకేష్ గిద్దలూరు చేరుకుంటారని తెలియచేశారు. ఆదివారం నాడు జరిగే శంఖారావం కార్యక్రమంలో తెలుగుదేశం శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జడ్పీటీసీ, సర్పంచులు, మాజీ సర్పంచులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, ముఖ్య నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ







అద్దంకి, మేజర్‌న్యూస్: ఇటీవల మృత్తి చెందిన పలువురి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం వారి వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. అద్దంకి మండలం చెరువు కొమ్ముపాలెం గ్రామానికి చెందిన మల్లాది నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కరి సత్య నారాయణ అనారోగ్యంతో బాధ పడుతుండగా విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. బల్లికురవ మం డలం రామాంజనేయ పురం గ్రామానికి చెందిన దాసరి ప్రసాదు, గోపి అన్నదమ్ములు ఇరువురు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, ఇటీవల మృతి చెందిన కుంచాల గోపి కుటుంబ సభ్యులను వారి వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. అనంతరం బల్లికురవ మండలం సూరేపల్లి గ్రామానికి చెందిన గుర్రాల వీరరాఘవమ్మ ఇటీవల మృతిచెందగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు.

# చంద్రబాబు సిఎం అయితేనే బిడ్డలకు మేలు జరుగుతుంది

## - కందుకూరు అభివృద్ధి ఇంటూరి నాగేశ్వరరావుతోనే సాధ్యం

## - ఇంటూరి సౌజన్య ప్రచారానికి ప్రజల మద్దతు





కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు ప్రాంతం అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో చంద్రబాబునాయుడు, కందుకూరులో ఇంటూరి నాగేశ్వరరావు అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని టిడిపి కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య అన్నారు. శుక్రవారం పట్టణంలని 9వ వార్డు రెవెన్యూ కాలనిలో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసి మద్దతు కోరారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే మనకు, మన బిడ్డలందరికీ మంచి జరుగుతుందని అన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా ప్రజలకు జగన్ మోహన్ రెడ్డి ద్రోహం చేసిన విషయాన్ని అందరూ గుర్తు చేసుకోవాలన్నారు. ఈసారి కందుకూరులో తెలుగుదేశం పార్టీ తప్పక విజయం సాధిస్తుందని ఆమె తెలిపారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, కష్టాలలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న ఇంటూరి నాగేశ్వరరావును ఆశీర్వదించాలని సౌజన్య అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, వార్డులోని మహిళలు, పట్టణ మహిళా కమిటీ సభ్యులు, వార్డు నాయకులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, దామా కోటేశ్వరరావు, అలా ప్రసాద్, ఆత్తోట మాల్యాద్రి, గోచిపాతల కొండయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# చీమకుర్తి అంబేద్కర్‌నగర్‌లో 'టిడిపి కార్యాలయం' ప్రారంభం





చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో 20,21,31 బూత్‌ల కమిటి ఇన్‌చార్జి, టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ రమణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టిడిపి కార్యాలయాన్ని సంత నూతలపాడు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బి.ఎన్. విజయకుమార్ ప్రారంభించారు. తొలుత బి.ఎన్.విజయకుమార్‌ను టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, కృష్ణవేణి దంపతులు గజపూలమాలతో ఘనంగా సన్మానిం చారు. టిడిపి కార్యాలయాన్ని బి.ఎన్.విజయకుమార్ ప్రారంబించి మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనలో రాష్ట్రం అన్ని రంగాలల్లో నష్టపోయిందని, ఆర్థిక సంక్షోభం ఏర్పడే పరిస్థితి నెలకొందని, మరలా పురోభివృద్ధి చెందాలంటే టిడిపి,జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, చంద్రబాబును ముఖ్యమంత్రిగా పట్టంకట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడకా స్వాములు, మన్నం ప్రసాదు, జి.సుబ్బారావు, యడ్లపల్లి రమణయ్య, గంగుల పార్వతి, ఆశ్వీరాదం, సంగీతం శ్రీను, ముప్పూరి సుబ్బారావు, యడ్లపల్లి బ్రహ్మం, యడ్లపల్లి సురేష్, భారీగా మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లు జగనన్న సైనికులు..

## - చీమకుర్తిలో వాలంటీర్లకు వందన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మంత్రి మేరుగ నాగార్జున

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ప్రతి గడపకు సంక్షేమ పథకాలను చేరవేస్తున్న వాలంటీర్లు జగనన్న సైనికులని, ఆయన నమ్మకం వారేనని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. శుక్రవారం చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వాలంటీర్లకు వందన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పథకాల కోసం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ కార్యాలయాల చుట్టు తిరగాల్సిన పరిస్థితి



ఉండేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా ఇంటి వద్దకే పథకాలను అందిస్తున్న ఘనత వాలంటీర్లకు దక్కుతుందన్నారు. వేతనాలు తక్కువైనా వాలంటీర్లు ఎంతో దయాగుణంతో సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ప్రతిపక్షాలు ఎన్ని నిందలు వేసినా ఎంతో ధైర్యంగా నిలబడి వాలంటిర్లు సేవలందిస్తున్నారన్నారు. సేవామిత్ర, సేవారత్న, సేవా వజ్ర పురస్కారాలతో వాలంటీర్లను సత్కరించారు. జగనన్న కాలనీలలోని లబ్దిదారులకు ఇంటి పట్టాలకు సంబందించిన రిజిస్ట్రేషను డాక్యుమెంట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి పూర్ణచంద్ర రావు, ఎంపిడిఓ రాఘవేంద్ర, తహశీల్‌దారు సురేష్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరెడ్డి, మండల పరిషత్ కార్యాలయ ఏ.ఓ.సీతారామారావు, సిబ్బంది రవి, జె.పి, మాజీ చైర్మన్ చల్లా అంకులు, వైస్ ఎంపిపిలు, వైస్ చైర్మన్లు, జేసీఎస్ ఇన్‌చార్జిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో ఎమ్మెల్యే బుర్రా విస్తృత పర్యటన

## - ప్రముఖులను కలసి మద్దతు కోరుతున్న బుర్రా మధుసూధన్

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు వైకాపా ఇన్‌చార్జ్‌గా కనిగిరి



ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్ యాదవ్ కందుకూరులో తన దూకుడును పెంచారు. కందుకూరులో నాయకులతో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయడంతోపాటు మండలాల్లో పర్యటించి వైకాపా శ్రేణులన అక్కున చేర్చుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో కందుకూరులోని ఆర్అండబి అ అతిథి గృహంలో వైకాపాకు చెందిన పలువురు నాయకులు బుర్రాను కలిసి పరిచయం చేసుకున్నారు. కందుకూరులో వైకాపా గెలుపు లక్ష్యంగా అందరం కలసి పనిచేద్దామని బుర్రా వారికి సూచించారు. అనంతరం కందుకూరు పట్టణంలోని వివిధ ఆసుప్రతులను నిర్వహిసుతష్ట్రు వైద్యులను బుర్రా మధుసూధన్‌రావు కలిసి మద్దతు కోరారు. కోటారెడిఆసుప్రతిలో డాక్టర్ కోటారెడ్డి రెడ్డి కుమారుడు శివకుమార్ రెడ్డి, మనవడు సాకేత్ రెడ్డిలను కలిసి మద్దతు కోరారు. మాజీ మున్సిపల్ చైర్మెన్ దివి లింగయ్యనాయుడును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అలాగేడాక్టర్ అజ్మల్ హుసేన్, హరిణీ ప్రజావైద్యశాల డాక్టర్ మల్లికార్జునను కలిసి మద్దతు కోరారు. నిన్నా మొన్నటి వరకు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి వద్ద ఉన్న వారు ఒకొక్కరిగా బుర్రా పంచాన చేరుతున్నారు.

# పల్స్‌పోలియో అవగాహన ర్యాలీ

పొదిలి,మేజర్‌న్యూస్ : పట్టణంలోని ఆరోగ్య కేంద్రం, ఉప్పలపాడు పిహెచ్‌సీ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సంయుక్తంగా పల్స్‌పోలియో అవగాహన ర్యాలీ పట్టణంలో జరిగింది. పట్టణంతో పాటు, మండలంలో అన్ని గ్రామాల్లో 47 పోలియో చుక్కలు వేసే బూతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి, ఐదు సంవత్సరాలలోపు పిల్లల వరకు చుక్కలు వేయించుకోవాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు ఎం.సుగుణకుమార్, డాక్టర్ శరత్, సిఎంఒ విజయలక్ష్మి, సూపర్‌వైజర్ మెరినా, ఏఎన్‌ఎం విజయ తదితరులు పాల్గొన్నారు.



# కొనకనమిట్ల ఎంపిడిఓగా సుగుణమ్మ



కొనకనమిట్ల,మేజర్‌న్యూస్ : కొనకనమిట్ల మండలం అభివృద్ధి అధికారిగా సుగుణమ్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మద్దిపాడు మండలం నుంచి బదిలీపై ఆమె ఇక్కడకు వచ్చారు.

## ఇళ్ల నిర్మాణం పేరుతో పేదలను వంచించిన జగన్‌రెడ్డి

**ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్**



అద్దంకి, మేజర్‌న్యూస్: ఇళ్ల నిర్మాణం పేరుతో జగన్ రెడ్డి పేదలను దారుణంగా వంచించాడని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి నియోజకవర్గ పర్యటనలో భాగంగా శుక్రవారం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కు స్థానిక ప్రజలు మన సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అర్హులైన కొందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని ఇచ్చిన స్థలాల్లో కూడా పూర్తిస్థాయిలో బిల్లులు మంజూరు కావడం లేదని స్థానికులు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలపై పైసా భారం పడకుండా ప్రభుత్వ ఖర్చుతో వారికి మించి ఇస్తానన్న జగన్ రెడ్డి చివరకు నివాసానికి పనికిరాని సెంటు పట్టాలు ఇచ్చి ఆ స్థలాల్లో ఇల్లు కట్టుకోకుంటే వాటిని వెనక్కు తీసేసుకుంటామంటూ పేదలని బెదిరించాడని, దాంతో చేసేది లేక అప్పులు చేసి మరి ఇల్లే నిర్మాణాలను పేదలు చేపట్టాల్సి వచ్చిందని అన్నారు. ఓ టి ఎస్ పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో పదివేలు, పట్టణాల్లో 30వేల చొప్పున పేదలను ముక్కు పిండి మరీ వసూలు చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బాధితుల వద్ద నుంచే పరిహారం వసూలు చేసిన జగన్ రెడ్డి తన ఖజానా నింపుకున్నాడని, పేదలు సుఖంగా నివాసం ఉండాలని భావించి చంద్రబాబు వారి కోసం టిడ్కో ఇల్లు నిర్మిస్తే వాటిని కూడా జగన్ అప్పులకోసం బ్యాంకులో తాకట్టు పెట్టాడని విమర్శించారు. జగన్ రెడ్డిని నమ్మిన పాపానికి నేడు పేదలంతా అప్పుల భారంతో తాము పొందిన ఇళ్లను అమ్మకానికి పెట్టి చివరకు మరల ఎప్పటిలాగే గూడు లేని దుస్థితికి చేరే పరిస్థితి వచ్చిందన్నారు. జగన్ రెడ్డికి సంపాదన తప్ప పేదలు సంతోషంగా వారి సొంత ఇళ్లల్లో ఉండాలనే ఆలోచన లేదన్నారు. మరో 45రోజుల్లో తెదేపా జనసేన ఉమ్మడిప్రభుత్వం ఏర్పడుతుందని పేదలకు రెండు సెంట్లలో నాణ్యమైన ఇల్లు కట్టి ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## ప్రత్యేక హోదాకై సిఎం క్యాంపు కార్యాలయ ముట్టడిలో రాయిపాటి జగధీష్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో తాడేపల్లి ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయాన్ని ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ, ప్రత్యేక హెూదా విభజన సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ జైభారత్‌పార్టీ అధ్యక్షులు జెడి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయపాటి జగదీష్ మాట్లాడుతూ ప్రత్యేక హెూదా విభజన చట్టం హామీలు సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. జగన్మోహన్ రెడ్డి నరేంద్ర మోడీ మెడలు వచ్చి ప్రత్యేక హెూదా సాధిస్తారని 25 ఎంపీలు ఇస్తే ఆ ఎంపీలు ఇంటికే అయ్యారని ఎద్దేవా చేశారు. రాబోయే కాలంలో ప్రత్యేక హెూదా విభజన చట్టం హామీల కోసం మరింత పోరాటం చేస్తామని రాయపాటి జగదీష్ అన్నారు. మంగళ గిరి పోలీస్ తీసుకొని వెళ్లి పోలీస్ స్టేషన్లో కూడా నిరసన ప్రదర్శన చేశారు.

# జగన్ దుర్మార్గపు పాలనను అంతమొందించాలి

**వేమూరు నియోజకవర్గ టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి నక్కా ఆనందబాబు**

**భట్టిప్రోలులో నేతలతో ఎన్నికల సన్నాహక సమావేశం**





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జగన్మోహన్‌రెడ్డి దుర్మార్గపు పాలనను నిర్మూలించే సమయం ఆసన్నమైందని రాష్ట్ర మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ప్యోలిట్‌బ్యూరో సభ్యులు, వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన ఎన్నికల సన్నాహక కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి సర్వసభ్య సమావేశానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాకా శేషుబాబు అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతినిత్యం ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గుర్తించారని తగిన సమయంలో సైకో జగన్‌కు గుణపాఠం చెబుతారని అన్నారు. జగన్‌రెడ్డి ఈ నాలుగు సంవత్సరాల పదినెలల కాలంలో రాష్ట్రాన్ని అన్ని విధాలా సర్వనాశనం చేశారన్నారు.వేమూరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మూడుసార్లు పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తే ప్రజలు రెండుసార్లు విజయం అందించారని,తద్వారా మంత్రిగా పనిచేయడం జరిగిందని తెలిపారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేశానన్నారు. 2019 ఎన్నికల్లో తనపై గెలిచిన డాక్టర్ నాగార్జున మంత్రి పదవి చేపట్టి కూడా ఒక్క అభివృద్ధి పని కూడా చేయకపోగా, ఎన్నికలకు ఆరు నెలల ముందే వేమూరు నియోజకవర్గాన్ని వీడి మరో ప్రాంతానికి వలస వెళ్లారన్నారు.ప్రకాశం జిల్లాలో ఒకచోట పదేళ్లు నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న మరో వ్యక్తి ఇక్కడకు ఇన్చార్జిగా వచ్చారని, అభ్యర్థులే దొరకకపోవడంతో ఇలాంటి మార్పులు చేస్తూ మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు విభేదాలు లేకుండా ఐకమత్యంగా ఏకతాటిపై సమన్వయంతో పనిచేసి తన విజయానికి కృషి చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఆనందబాబు గెలుపుకు తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా,.వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్ పార్టీ మండల మాజీ కన్వీనర్ యర్రంశెట్టికరుణ శ్రీ నివాసరావు, వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు, కనపర్తి సుందర్రావు, వాకా నారాయణ, జొన్నాదుల వెంకటేశ్వరరావు, వామనపల్లి కోటేశ్వరరావు, పద్మజ, మంత్రమ్మ, జనసేన నాయకులు జగదీష్, విష్ణు మొలకల శ్రీనివాసరావు, యర్రంశెట్టి రవీంద్ర, టిడిపి నాయకులు యడ్ల జయశీలరావు, కంభం సుధీర్, వేల్పూరి వెంకట్రావు మండల పరిధిలోని జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు, క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

## రాక్షస పాలన అంతమే టిడిపి-జనసేన కూటమి లక్ష్యం :అనగాని



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఉన్న అరాచక పాలనను తుదముట్టించేందుకు టిడిపి జనసేన కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎం. సి.ఏ హాల్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే అనగాని మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పి చరమగీతం పాడాలన్నారు. సైకో పాలల్లో రాష్ట్రం 30 సంవత్సరాలు అభివృద్ధిలో వెనక్కి వెళ్ళిందన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం రానున్న 40 రోజులు పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్వప్రయోజనాల కోసం కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమిగా ఏర్పడి సైకో పాలనపై యుద్ధం చేస్తున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని 7అసెంబ్లీ నియోజకవర్గాలలో తెలుగుదేశం జనసెన పార్టీ బలపర్చిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు నాయకులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను, కూటమి సైనికులు నిరంతరం ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. పరిపాలన వికేంద్రీకరణ మూడు రాజధానుల పేరుతో ప్రజలను మోసం చేస్తూన్న జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా తీర్చిదిద్దారని ఆరోపించారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు(జి.ఎస్) మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలకు ప్రజలు నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. నియోజకవర్గ డెల్టా టైగర్ అనగాని సత్యప్రసాద్ హ్యాట్రిక్ సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. టిడిపి, జనసైనికులు రాష్ట్రంలో కొనసాగుతున్న దుర్మార్గపు పాలనను అంతమొందించేందుకు సైనికులు వలె పనిచేసి రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, పార్టీ పరిశీలకులు రామస్వామి, నిజాంపట్నం జిల్లా పరిషత్ సభ్యులు నర్రా సుబ్బయ్య, తాత ఏడుకొండలు, కుమారస్వామి,నాగులు పున్నారావు, కొలసాని రాము, ఉప్పాల సాంబశివరావు, పిట్టు శ్రీనివాస్‌రెడ్డి, నర్రా వెంకట కృష్ణ ప్రసాద్, రేపల్లె రామాంజనేయులు, గోగినేని పట్టాభిరామారావు, పంతాన్ని మురళీధరరావు, జి వి.నాగేశ్వరరావు, మేక శివరామకృష్ణ, విచారపు వీరయ్య, జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, నియోజకవర్గ కన్వీనర్ మత్తి భాస్కరరావు, మహిళ రాష్ట్ర జిల్లా ప్రతినిధులు దున్న జయప్రద,యలవర్తి లక్ష్మి, లక్ష్మీనరసమ్మ, తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకుడిగా మీతోనే ఉంటా!

**మీకు కష్టం వస్తే మీకు తోడుగా ఉంటా**

**వేగేశన నరేంద్ర వర్మ**



బాపట్ల రూరల్ మేజర్‌న్యూస్ : జాతీయ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ సంయుక్తంగా ఇంటింటికి తెలుగుదేశం మీ మాట - నా బాట, జనసేన టిడిపి జనబాట కార్యక్రమంలో భాగంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి ఎం. ఎల్. ఏ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బాపట్ల మండలం, మహాత్మాజిపురం, కుక్కలవారి పాలెం, దరివాదకొత్త పాలెం గ్రామములో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టో ను మహిళామణులకు వివరించారు.అనంతరం తన గురించి వివరించే పుస్తకం మరియు చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మీ అందరి ఆదరాభిమానాలతో కచ్చితంగా తెలుగుదేశంపార్టీ, జనసేనపార్టీతో కచ్చితంగా భారీ మెజారిటీతో విజయం సాధిస్తామ న్నారు. నెల ముందే టిడిపి జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా చంద్రబాబు నాయుడు తనని ప్రకటించడం ఎంతో సంతోషముగా ఉన్నదని అన్నారు.ఇంటింటికి తెలుగుదేశం మీ మాట నా బాట కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు నియోజకవర్గంలో సుమారు 2500



కిలోమీటర్లు నడిచి ప్రతి కుంటుబాన్ని పలకరించి, వైసిపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న భాధలు అడిగి తెలుసుకున్నా నన్నారు. అధికారంలో వున్నా కూడా ఎప్పుడు మీకు సేవకుడిని లాగానే వుంటానని అన్నారు. మీకు కష్టం వస్తే మీకు నేను తోడుగా ఉంటానన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడి సంకీర్ణ ప్రభు త్వంలో బాపట్ల నియోజకవర్గంను మోడల్ నియోజక వర్గంగా చేసే బాధ్యత తనదని అన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, జనసేన సైనికులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ గెలుపుకు సమన్వయంతో కృషిచేద్దాం: ఎంపీపీ వెంకటేశ్వర్లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వైసీపి అధిష్ఠానం నిర్ణయించిన అభ్యర్థికి గెలుపుకోసం సమన్వయంతో కలిసి మెలసి మండలంలో భారీమెజారిటీ సాధించడానికి కృషిచేద్దామని మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు పలువురు నాయకులు అన్నారు. శుక్రవారం ఎంపిపి కార్యాలయంలో మండలంలోని పలువురు నాయకులు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇటీవల వైసీపి అధిష్ఠానం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జిగా డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను నియమించారని ఇంతవరకు ఇక్కడ ఎమ్మెల్యేగా బుర్రామధుసూదన్ యాదవ్ ఉన్నారని సర్వేల ఆధారంగా ఎమ్మెల్యేను కాదని జడ్పీటిసిగా ఉన్న దద్దాలను ఇంచార్జిగా నియమించి కందుకూరు నియోజకవర్గ ఇంచార్జిగా ఎమ్మెల్యే బుర్రాను ప్రకటించారని గత పది సంవత్సరాలుగా నియోజకవర్గంలో వైసిపి నాయకులకు కార్యకర్తలకు అన్నివిధాల సహకరించి పార్టీని అభివృద్ధిచేసి స్థానికసంస్థల ఎన్నికల్లో అన్నివర్గాలకు న్యాయం చేసిన ఎమ్మెల్యే బుర్రా మీద అభిమానంతో ఇటీవల కొందరు ప్రజాప్రతినిధులు నాయకులు దూరంగా ఉన్నారని ఇపు డు నాయకులు అందరూ మనస్పర్థలు వీడి ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ అని బేదాభిప్రయాలు లేకుండా అందరూ ఐకమత్యంతో కలిసికట్టుగా అధిష్ఠానం నియమించిన దద్దాల నారాయణ యాదవ్ విజయానికి ఎంపిపి మూడ మంచు వెంకటేశ్వర్లు అధ్వర్యంలో సీనియర్ నాయకులు భువనగిరి వెంకటయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి ఇతర నాయకుల సలహాలు సూచనలతో దద్దాల నారాయణయాదవ్ విజయానికి కృషిచేసి భారీమెజారిటీ సాధించడానికి కృషిచేద్దామని సమిష్టిగా చర్చించి పార్టీ కార్యక్రమాలను చేపడుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూడ మంచు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, మండల వైసిపి అధ్యక్షుడు బి.వెంకటయ్య, మండల జెసియస్ కన్వీనర్ బి.తిరుపతిరెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి (సర్పంచ్) ఆంజనేయ దేవస్థానం చైర్మన్ యం.మొరార్జీ, సర్పంచులు మద్దిశెట్టి శైలజ నరసింహ, బొట్లా చిరంజీవి సిహెచ్ రాధ లక్ష్మీనారాయణ, భాను తేజ్, యంపిటిసి మితికాల పి.గురవయ్య, హ్యూమన్ రైట్స్ గౌస్ బాషా,నాయకులు బత్తుల శ్రీనివాసులు, అద్దంకి రమణయ్య, టి.అంకబాబు, ఐ.వీరాంజనేయులు, డియన్‌అర్, దనెంకుల నాగేంద్ర, నాగేష్, బత్తుల దేవరాజు, కె.భాస్కరరెడ్డి, రామసుబ్బయ్య, పి.రమేష్, బి.వెంకటేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కోడిపర్రు లో అమ్మవారికి పూజలు చేసిన మాజీ మంత్రి

కోడిపర్రు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: సమాజ శ్రేయస్సు కోరి ప్రతి ఒక్కరూ నిత్యం దైవభక్తిలో పునీతం కావాలని రాష్ట్ర మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. వేమూరు మండలం కోడిపర్రు గ్రామంలో శ్రీ పోతురాజు స్వామి, మహాలక్ష్మి,చిన్నమ్మ, ముత్యాలమ్మ,నేరేళ్ళమ్మ వార్ల దేవస్థానం తిరునాళ్ళ సందర్భంగా శుక్రవారం జరిగిన ప్రత్యేక పూజలో మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు,వేమూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ కర్త ఉసా రాజేష్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆనంద్ బాబు మాట్లాడుతూ ఆదివారం వరకు జరిగే ఈ తిరునాళ్ళలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి, దేవతామూర్తులను కొలిచి,రాష్ట్ర ప్రయోజనాలు, శాంతి,సౌఖ్యం వనగూడె విధంగా వరాలను దేవత మూర్తులను కోరాలని ఆయన తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులైన సొంఠి రామయ్య ఆధ్వర్యంలో ఆనందబాబు,రాజేష్ లను సాధనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విష్ణుమొలకల శ్రీనివాసరావు,జగదీష్,గ్రామ స్తులు సొంఠి రామయ్య,కొంగల దానియేలు,నండూరి యాకోబ్,వాకా గోపాలకృష్ణ,వాకా ఆంజనేయులు,వాకా దినేష్,కాకర్ల ఏసుబాబు,కంచర్ల డాక్టర్ పాల్,వాకా వెంకటేశ్వరరావు, పడమటి సాంబయ్య,జల్లి బాబురావు పాల్గొన్నారు.

## 3న వైసీపి ఇంచార్జి దద్దాల ఆత్మీయ సమావేశం: ముత్యాల నారాయణరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం వైసీపి ఇంచార్జిగా నియమితులైన డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ ఆత్మీయ సమావేశం ఈనెల 3వతేది ఆదివారం ఉదయం బెంగుళూరు నగరంలోని కామధేనునగర్ ఐటిపిఎల్ మెయిన్ రోడ్ యస్‌కెజి కళ్యాణ మందిర్ నందు నిర్వహిస్తున్నట్లు మండలంలోని అయ్యలూరి వారిపల్లె గ్రామానికి చెందిన నియోజకవర్గ వైసీపి నాయకులు ముత్యాల భారతి నారాయణరెడ్డి(సర్పంచ్) తెలిపారు. శుక్రవారం ముత్యాల నారాయణరెడ్డి మాట్లాడుతూ బెంగుళూరు నగరంలో నివాసముంటున్న కనిగిరి నియోజకవర్గానికి చెందిన ఆరుమండలాలకు సంభందించి గ్రామాలలోని తెలుగుప్రజలు వైసీపి ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వైసీపి అధిష్ఠానం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దీవెనలు మాజీమంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజాప్రతినిధుల సహకారంతో నియమితులైన కనిగిరి వైసీపి ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌ను ఆశీర్వదించి ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఒకప్రకటనలో వైసీపి శ్రేణులను ముత్యాల నారాయణరెడ్డి కోరారు.

## టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్ సాధ్యం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారం వస్తే భవిష్యత్తు మారిపోతుందని తెలుగుదేశం పార్టీ ఎర్రగొండపాలెం సమన్వయకర్త గూడూరు ఎరిక్షన్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్న దోర్నాల గ్రామం, ఎస్సీ పాలెంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త గూడూరు ఎరిక్షన్ బాబు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలిలో భాగంగా టిడిపి అధికారంలోకి వచ్చాక మహాశక్తి పథకం ద్వారా మహిళలకు, ప్రజలకు అందించే పథకాల గురించి కరపత్రాలను పంచి వివరించారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు రావి కింది సుబ్బరత్నం, గుండారెడ్డి వెంగళరెడ్డి ఈదర మల్లయ్య, మాజీ కోఆప్షన్ నెంబర్ షేక్ మౌలాలి, సుబ్బారెడ్డి, టీడీపీ-జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వాజి భాస్కరరావు, ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డిల పర్యవేక్షణలో ఉభయ దాతల సహాయ సహకారాలతో అన్నిరకాల కార్యక్రమాలు శాస్త్రోక్తంగా వేద పండితులతో పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగాయి. శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి తిరుణాల 500 సంవత్సరాల చరిత్ర కలిగినది కావడంతో ఈ తిరుణాలకు ఒక ప్రత్యేకతను సంతరించుకున్నది. దీంతో ఈ తిరుణాలకు సుదూర ప్రాంతాల్లో ఉన్నటువంటి బంధుమిత్రులు, ఇంటి ఆడపడుచులు, కొత్త అల్లుళ్లతో ప్రతి ఇంట సందడి వాతావరణం నెలకొంటుంది. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఉభయ దాతల సహాయ సహకారాలతో వివిధ రకాల వినోద కార్యక్రమాలు నిర్వహించడం, ప్రతి ఉభయ దాతల వాభనం రోజు ఎవరి శక్తి కొలవారు కార్యక్రమాలను నిర్వహించుకుంటారు. రథోత్సవం రోజు మాత్రం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, దర్శి డిఎస్పి అశోక్ వర్ధన్, పొదిలి సీఐ మల్లికార్జున రావుల పర్యవేక్షణలో రథోత్సవం సజావుగా పురవీధులలో భక్తుల కోలహాల మధ్య, జయ జయ నినానుదాలతో అత్యుత్సాహంగా భక్తిశ్రద్ధలతో పోలీసుల కట్టుదిట్టమైన భద్రతల నడుమ జరిగింది. ఈ కార్యక్ర మంలో మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త గిద్దలూ రు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డిలు, మండల వైఎస్‌ఆర్సిపి పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, తర్లుపాడు మం డల ఎస్సై వేముల సుధాకర్ ముండ్లమూరుఎస్సై వై నాగ రాజు, కురిచేడు ఎస్సై ఆర్.సుమన్, కేకేమిట్ట ఎస్సై కే.మా ధవరావు, పొదిలి ఎస్ఐ జి.కోటయ్య, ఆలయ ఉభయ దాతలు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ వాదుల మహాసభకు తరలిరండి

ఒంగోలు, మేజర్‌న్యూస్: దళిత బహుజన సంఘాల ఐక్య వేదిక అధ్వర్యంలో ఈనెల 3వ తేదిన ఒంగోలు అంబేద్కర్ భవనంలో దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు అధ్యక్షతన జరుగు అంబేద్కర్ వాదుల మహాసభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరవు తారు. ఈ మహాసభలో రాష్ట్రంలో అంబేద్కర్ వాదంతో పనిచేస్తున్న నాయకులు, మేధావులు పాల్గొని దళిత బహుజనులకు దశా దిశా నిర్దేశం చేస్తూ, ఉపన్యసిస్తారు. ప్రధానంగా స్త్రీలు-అంబేద్కర్ గురించి కమీషన్ చైర్మన్ విశ్లేషణాత్మక ఉపన్యాసము చేస్తారు. సభా అనంతరం దళిత బహుజన సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించి రివ్యూ జరుపుతారు. కావున అంబేద్కర్ వాదులు, మేధావులు పాల్గొనిభాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. విలేకర్ల సమావేశంలో అంబేద్కర్ వాదులు కంకణాల ఆంజనేయులు, గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్య క్షులు గంటా సుబ్బారావు, చిట్టిమాల సంపత్ కుమార్, దుగ్గిరాల విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని శివ మణికంఠ భారత్ గ్యాస్ ఏజెన్సీ వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కలెక్షన్‌లను 26 మంది లబ్ధిదారులకు దోర్నాల మండల భారతీయ జనతా పార్టీ కన్వీనర్ సురవరం గండి వీరారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదలకు అండగా ఉంటారని రానున్న రోజుల్లో కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని మీరందరూ లబ్ధిదారులుగా పేదరికం పారదోలి మరల కేంద్రంలో 2024 ఎన్నికల్లో మరొకసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రి చేయాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ బి.మల్లారెడ్డి, గ్యాస్ ఏజెన్సీ అధినేత రావికింది నరసింహ, రావిక్రింది సుబ్బరత్నం తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండల అధ్యక్షునిగా గా రామరాజు,ఉపాధ్యక్షులుగా సింధు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవాని పాలెం మండలానికి రాజకీయంగా ఒక ప్రత్యేకత ఉంది. గత ఎన్నికల్లోఈ మండలం లో వైసీపీ పై చేయి సాధించి తమ నాయకున్ని విజేతగా నిలిపింది. అప్పటి నుండి ఎం ఎల్ ఏ గా గెలిచిన కొన తాను తన అనుంగ అనుచరులకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కోటిగా నెరవేర్చుతూ ముందుకు సాగుతున్నారు.ఈ క్రమంలో నే పిట్టలవాని పాలెం ఎంపీపీ గా మొదటి రెండున్నర సంవత్సరాలు బాజీ ని కొనసాగలి అని సూచించారు. తరువాత రెండున్నర సంవత్సరాలు ఉపాధ్యక్షుడు దెందుకూరి సీతారామరాజు ఎంపీపీ గా బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. అనుకున్న మాట ప్రకారం శుక్రవారం ప్రస్తుత ఎంపీపీ బాజీ తన ఎంపీపీ పదవికి రాజీనామా చేసి ఉపాధ్యక్షుడు అయిన దెందుకూరి సీతారామ రాజుకు బాధ్యతలు అప్పగించారు.ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ సాధారణంగా ఈ నిర్ణయం ఎంతో సాహసోపేతం అంటూ కొనాకు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాను నమ్మిన వారిని వదులుకోవడం ఇష్టం లేక రాబోవు రోజుల్లో మాజీ ఎంపీపీ కి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇస్తానని మాట ఇచ్చినట్లు సమాచారం.ఏది ఏమైనా రాబోవు ఎన్నికల్లో ఇటు ప్రతిపక్ష అభ్యర్థి పిట్టలవానిపాలెం మండల స్థానికుడు అదే విధంగా ఎంపీపీ కూడా అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అవటం తో రాజకీయం రసకందాయం లో పడింది. దీనికి ప్రధాన కారణం ప్రతి పక్ష పార్టీ లో బహునాయకత్యం అవటం తో పార్టీ కోసం కష్టపడి కష్టకాలం లో పార్టీ ని మోసిన వారిని దూరం చేయటం తోఅసమ్మతి పెరిగింది. ఈ క్రమంలో రామరాజుకి ఎంపీపీ ఇవ్వటం అసహనం లో ఉన్న సీనియర్ నాయకులు ఇప్పుడు రామరాజు వైపు మొగ్గుచూపే అవకాశం ఉంది అని సమాచారం. దీనికి ప్రధానంగా సూత్రధారి, పాత్రధారి ఆ పార్టీ లో ఉంది ప్రతిపక్షం పార్టీ ఆడిగిస్తున్నారని ప్రజలు చెవులు కొరుకుంటు న్నారు. ప్రతి పక్ష పార్టీ లో ఇలాగే కొనసాగితే నమ్మిన నాయకుని చివరకు భంగం కలగక తప్పదు అని విశ్లేషకుల భావన. దీనికి తోడు భవనం వారి పాలెం లో అక్కడి ఎంపీటీసీ దొంతి రెడ్డి సింధు కు మండల ఉపాధ్యక్ష.పదవి ఇవ్వటం తో సర్వత్రా చర్చ సాగుతోంది. ఇది కదా రాజకీయం అంటు నాయకులు ఆశ్చర్యం కి లోనవ్వుతు న్నారు. ఏది ఏమైనా అధికార ప్రతిపక్షపార్టీ లు మాత్రం ఎత్తులు కి పై ఎత్తులు వేస్తూ ఒకే సామాజిక వర్గానికి ఇటు ఎంపీపీ పదవి అటు ఎం ఎల్ ఏ అభ్యర్థి కట్టబెట్టడం వారికి ప్రజల్లో ఉన్న ఆదరణ ను గుర్తు చేస్తుంది అనిప్రజలు అంటున్నారు. ప్రతిపక్ష పార్టీ లో ఇలాగే పరిణామాలు ఉంటే రాబోవు ఎన్నికల్లో రామరాజు హవా సాగటం ఖాయం అంటూ ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలునాయకులు అధికారులు పాల్గొన్నారు.

# కరణం బలరాం-వెంకటేష్‌లను కలిసిన డీఎస్పీ



చీరాల రూరల్, మేజర్ న్యూస్: డీఎస్పీగా నూతన బాధ్యతలు చేపట్టి డీఎస్పీ బేతపూడి ప్రసాద్ శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తిని మరియు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ బాబులను కలుసు కున్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం డీఎస్పీ బేతపూడి ప్రసాద్ కరణం బలరాంతో పాటు వెంకటేష్‌బాబును మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ బేతపూడి ప్రసాద్ కరణం బలరాంకు, కరణం వెంకటేష్‌బాబులకు పుష్ప గుచ్ఛాలు అందజేయగా వారిరువురు డీఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: కొరిసపాడు మండలంలోని పలు గ్రామాలలో ప్రమాదాలలో గాయపడిన మరియు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పలు కుటుంబాలను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. కొరిసపాడు మండలం పి గుడిపాడు గ్రామానికి చెందిన కొమ్మనబోయిన వెంకట సుబ్బారావు కిడ్నీ వ్యాధి బారిన పడటంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి అతనిని పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న అదే గ్రామానికి చెందిన గాలి సురేష్, రోడ్డు ప్రమాదంలో గాయపడిన





పాలిపోగు కోటయ్య, కందుకూరి మరియ బాబు ను, గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న తమ్మవరం గ్రామానికి చెందిన దుగ్గినేని నాగేశ్వరరావును, ఇటీవల ప్రమాదంలో గాయపడిన కొప్పోలు గోపి మరియు ప్రతాప్ లను పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. అనంతరం అనమనమూరు గ్రామ మాజీ సర్పంచ్ ధనయ్య సోదరుడు అంజయ్య ఇటీవల మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# పోలియో రహిత సమాజమే అందరి లక్ష్యం

### పల్స్ పోలియో ర్యాలీ కార్యక్రమంలో

### మోదేపల్లి వైద్యాధికారిని డాక్టర్ నవ్యా రెడ్డి

అద్దంకి, మేజర్ న్యూస్: పోలియో రహిత సమాజ నిర్మాణమే మన అందరి లక్ష్యం కావాలని మోదేపల్లి వైద్యాధికారిని డాక్టర్ నవ్యా రెడ్డి అన్నారు. మండలంలోని సింగరకొండ పాలెం సచివాలయం వద్ద పల్స్ పోలియో ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ



సందర్భంగా డాక్టర్ నవ్యా రెడ్డి మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీ ఆదివారం మోదేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఐదు సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కల్ని వేయించాలన్నారు. ఈ కార్యక్రమానికి చిన్నారుల తల్లిదండ్రులు సహకరించి పోలియో చుక్కలను వేయించినట్లయితే పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించిన వారవుతారని అన్నారు. మోదేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు మొత్తం 3812 మంది మరియు ఇటుక బట్టీల ప్రాంతాలలో హైరిస్క్ చిన్నారులు 453 మంది ఉన్నారని ప్రతి ఒక్క చిన్నారి తల్లిదండ్రులు తమ పిల్లలకు రెండు పోలియో చుక్కలను వేయించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమాధాన కుమార్, ఎం.ఎల్ హెచ్ పి పద్మావతి, ఏఎన్ఎం ఏసమ్మ, ఆరోగ్య సహాయకులు నాగమోహన్, ఆషాలు పాల్గొన్నారు.

# 10న జరిగే సిద్ధం సభకు భారీగా వైసీపీ నాయకులు తరలిరావాలి

## - సిద్ధం పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఈ నెల 10వ తేదిన బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం, మేదరమెట్ల మండలంలోని పి.గుడిపాడు వద్ద ముఖ్య మంత్రి జగనన్న ఆధ్వర్యంలో జరిగే సిద్ధం సభకు మార్కాపురం నియోజకవర్గం నుండి వైసీపీ కుటుంబ సభ్యులందరూ భారీగా తరలిరావాలని గిద్దలూరు శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మార్కాపురం జవహర్ నగర్‌లోని ఎమ్మెల్యే అన్నా నివాసంలో పలువురు వైసీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే అన్నా సిద్ధం సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గం నుండి భారీగా వైసీపీ శ్రేణులు తరలిరావాలని, జగనన్న మన రాష్ట్రానికి చేయనున్న దిశా, నిర్దేశాలను ప్రతి ఒక్కరికి వివరించి రాబోయే ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేయాలన్నారు. మార్కాపురం నియోజకవర్గ పరిధిలోని వైసీపీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు,



వైసీపీ నాయకులు, కార్యకర్తలు, డైరెక్టర్లు, సోషల్ మీడియా సభ్యులు, వైసీపీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొనాలని ఎమ్మెల్యే అన్నా పిలుపునిచ్చారు.

# పేద విద్యార్థులకు ఉన్నత విద్యే ప్రభుత్వ ధ్యేయం

## - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



బాపట్ల, మేజర్‌న్యూస్: పేదరికం నుండి బయటపడాలంటే చదువే ఏకైక మార్గమని గట్టిగా నమ్ముతున్న రాష్ట్ర ప్రభుత్వం పేదింటి పిల్లల ఉన్నతవిద్య కలలను నిజం చేస్తూ జగనన్న విద్యా దీవెన పథకాన్ని అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం 2023-24 త్రైమాసికానికి సంబంధించిన విద్యా దీవెన నిధులను విద్యార్థులు, తల్లుల సంయుక్త ఖాతాలో నేరుగా జమ చేసే కార్యక్రమంను కృష్ణ జిల్లా పామర్రులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించగా, బాపట్ల కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సి, ఎస్టీ, బిసి, ఇబిసి, ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ, కాపు వర్గాలకు చెందిన 29402 మంది విద్యార్థులకు సంబంధించిన 24 కోట్ల 82 లక్షల రూపాయలను విద్యార్థులు, తల్లుల సంయుక్త ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. పేదరికం నుండి బయటపడేసే సాధనం చదువని గట్టిగా నమ్ముతున్న రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు విద్యారంగంలో వెచ్చించి పలు విప్లవత్మాక మార్పులను తెచ్చిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రపంచంతో పోటీ పడి చదువుకుని తమ తర్వాతి తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి అర్జున్ రావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి జె.రాజ డిబోరా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రకాశం, వివిధ కాలేజీల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ బందోబస్తు నడుమ ఇంటర్ పరీక్షలు ప్రారంభం

అద్దంకి ,మేజర్ న్యూస్: భారీ బందోబస్తు నడుమ అద్దంకిలో ఇంటర్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పట్టణం లోని 4 కేంద్రాలలో మొత్తం 998 మంది విద్యార్థులను కేటాయించగా 920 మంది పరీక్షలకు హాజరు కాగా 78 మంది



గైర్హాజరయ్యారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన పరీక్షలు మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల, విశ్వ భారతి, శ్రీ సాధన గోవిందాంబికా పరమేశ్వరి, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో పరీక్షలు జరిగాయి. పరీక్ష కేంద్రాల వద్ద అద్దంకి సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరిగిన పరీక్ష కేంద్రం వద్ద సిఐ కృష్ణయ్య తనిఖీ చేశారు. శనివారం ఇంటర్ సెకండియర్ పరీక్షలు జరగనున్నాయి.

# సుబ్బారెడ్డికి ఎంఈఓ సుబ్బయ్య ఘన నివాళి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎంపీపీ ఎస్..శివరాంపురం జనరల్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ అకాల మరణం చెందిన ఎన్.సుబ్బరామిరెడ్డి పార్థివ దేహాన్ని గురవారెడ్డి పాలెంలో తాళ్లూరు మండల విద్యాశాఖ అధికారి జివి సుబ్బయ్య, యూటిఎఫ్, ఏపిటిఎఫ్ నాయకులు సందర్శించి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. సుబ్బరామిరెడ్డి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో ఎంఈఓతో పాటు జవహర్, నాగిరెడ్డి, జగదీశ్వరి, శ్రీనివాస్, వెంకటేశ్వర రెడ్డి, అరుణ పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌గా కిరణ్ కుమార్ బాధ్యతలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: మున్సిపల్ నూతన కమిషనర్‌గా శుక్రవారం ఈ.కిరణ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన రవీంద్ర రానున్న ఎన్నికల నేపథ్యంలో బదిలీ అయ్యారు. ఇందులో భాగంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తానని ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. మున్సిపల్ పారిశుద్ద్యంపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు.



# గొర్లగడ్డలో పర్యటించిన ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణ పరిధిలోని గొర్లగడ్డ వార్డులో గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ దొడ్డ



భాగ్యలక్ష్మి, పలువురు ముస్లిం పెద్దలు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అన్నాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా స్థానిక వార్డులో ముస్లిం పెద్దలు, పలువురు నాయకులతో సమావేశమై సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ రాబోయే 2024 ఎన్నికల్లో ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉండి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే అన్నా కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన అన్నా

పొదిలి,మేజర్‌న్యూస్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన షేక్ షావుద్దీన్‌కు శుక్రవారం వైకాపా మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన తండ్రి షేక్ ఖాదర్‌బాషాకు అందజేశారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు, తమకు సిఎం రిలీఫ్ ఫండ్ వచ్చేవిధంగా సహాయం చేసిన నవాబ్‌మిట్ట యువనాయకుడు షేక్ గౌస్‌బాషాలకు మృతిడి తండ్రి ఖాదర్‌బాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



### మార్కాపురం:

పట్టణానికి చెందిన షేక్ భాను 21వ బ్లాక్ కౌన్సిలర్ వాళ్ళ అమ్మకి 1,20,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గిద్దలూరు శాసన సభ్యులు, మార్కాపురం సమన్వయకర్త అన్నా రాంబాబు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 20వ బ్లాక్ కౌన్సిలర్ షేక్ సలీం, 21వ బ్లాక్ కౌన్సిలర్ షేక్ భాను, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పిన్నికి లక్ష్మీ ప్రసాద్ యాదవ్, శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయ మాజీ ధర్మకర్త నాలి కొండయ్య యాదవ్, వైకాపా నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం

టంగుటూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనవి. కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు 158 మంది విద్యార్థులు రాయవలసి ఉంటుండగా అందులో 152 మంది విద్యార్థులు మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్, పరీక్షల ముఖ్య నిర్వహణ అధికారి నారాయణరావు తెలిపారు. 6 మంది పరీక్షలకు హాజరు కాలేదని ఆయన తెలిపారు. మొదటిరోజు తెలుగు, ఒకేషనల్ గ్రూపుకు జిఫ్‌సి సబ్జెక్టులకు పబ్లిక్ పరీక్షలు జరిగినట్లు ఆయన తెలిపారు. మొదటిరోజు ఇంటర్ మొదటి సంవత్సరం పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు నారాయణరావు తెలిపారు. పరీక్షలు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై నాగేశ్వరరావు కళాశాల వద్ద144 సెక్షన్ విధించి తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్యే అన్నాను కలిసిన మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం మున్సిపల్ కమిషనర్‌గా కె.కిరణ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం గిద్దలూరు శాసనస భ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అన్నా రాంబాబుని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు విషయాలపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ షంషీర్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆస్తి, ఖాళీ జాగా పన్నుపై వడ్డీ మాఫీ

చీమకుర్తి, మేజరన్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.ఎం.యస్. నెం.35 ఎం.ఏ. తేది. 29-02-2024 ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో అన్ని నగరపాలక, పురపాలక సంఘాలలో ఆస్తి, ఖాళీ జాగా పన్నుల విషయంలో ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు, ఈ ఆర్థిక సంవత్సరం పన్ను పై విధించిన వడ్డీని వన్ టైమ్ మెజర్‌గా మాఫీ చేయడం జరిగినది. అయితే, పన్ను చెల్లించవలసిన పన్ను చెల్లింపుదారులు బకాయి ఉన్న మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరంతో సహా ఒకే సారి తేది 31-03-2024 లోపు చెల్లించినట్లైతేనే ఈ వడ్డీ మినహాయింపు వర్తిస్తుందని చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వడ్డీ మినహాయింపు లబ్ధిని పొంది మీ ఆస్తి, ఖాళీ జాగా పన్ను బకాయిలని వడ్డీ లేకుండా ఒకే సారి తేది ఈ నెల 31వ తేది లోపు చెల్లించాలన్నారు.ఆస్తి, ఖాళీ జాగా పన్ను పై వడ్డీ మాఫీ పన్నులు మున్సిపల్ ఆఫీసు ఇంటి పన్నుల వసూల కౌంటర్ నందు చెల్లించవచ్చును. అంతే కాకుండా పన్నులను ఆన్-లైన్ ద్వారా (https://cdma.ap.gov.in) నెట్-బ్యాంకింగ్ ద్వారా కానీ, డెబిట్/ క్రెడిట్ కార్డు ల ద్వారా కానీ, UPI ద్వారా కానీ చెల్లించవచ్చు. మీ బకాయిల మొత్తాన్ని వెంటనే చెల్లించండి, వడ్డీ మాఫీ లబ్ధిని పొందాలని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు.



## సంజీవిని అనాధ వృద్ధాశ్రమానికి చేయూత

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు కేంద్రంలో ఉన్నటువంటి సంజీవిని అనాధ వృద్ధాశ్రమానికి తమ వంతు సహాయంగా గిద్దలూరు పట్టణంలోని విడతల చారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షులు విడుదల రమేష్ రెడ్డి కుమార్తె



పుట్టినరోజు సందర్భంగా మన సంజీవిని అనాధ వృద్ధాశ్రమానికి 5000 పాంప్లెట్స్ ముద్రించి బహుకరించడం జరిగినది. గిద్దలూరులో ఆశ్రమం ఉండడం వలన మనకు ఎంతో సంతోషంగా ఉంది అని తెలియజేశారు. సంజీవిని అనాధ వృద్ధాశ్రమానికి మా పిడతల ఫౌండేషన్ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఆశ్రమం నిర్వాహకులు రాజశేఖర్ మాట్లాడుతూ ఆశ్రమం డెవలప్ చేయడం కోసం మీ వంతు సహాయంగా ముందుకు రావాలని మనవి చేసుకుంటున్నాను. వెంకట హేమ వర్షిని మేడం ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు ఆశీస్సులు మీకు మీ కుటుంబానికి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

# పేద విద్యార్థులకు అండగా జగనన్న విద్యాదీవెన

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పేద విద్యార్థులు కూడా పెద్ద పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో పేద విద్యార్థులకు అండగా జగనన్న విద్యాదీవెన పథకం నిలుస్తుందని గిద్దలూరు శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు అన్నారు. శుక్రవారం మార్కాపురం మండలంలోని దరిమడుగులో ఏ1 గ్లోబల్ ఇంజనీర్ కళాశాలలో ఏర్పాటు చేసిన జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సుల్లో చదివే పేద విద్యార్థుల కాలేజీలకు క్రమం తప్పకుండా జమ చేస్తున్న జగనన్న కు మనం అండగా ఉండాలన్నారు. ముందుగా ఎమ్మెల్యే అన్నాను ఎ1 గ్లోబల్ ఇంజనీర్ కళాశాల నిర్వహకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలంచర్ల బాలమురళీకృష్ణ, ఏ వన్ గ్లోబల్ విద్యాసంస్థల చైర్మన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షంషిర్ అలీ బేగ్, తర్లపాడు మండలం ఎంపీపీ భూ లక్ష్మమ్మ, రాష్ట్ర బీసీ నాయకులు పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్, మాజీ జెడ్పీటిసి రంగారెడ్డి, బట్టగిరి తిరుపతి రెడ్డి, కళాశాల నిర్వహకులు, వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు

మార్కాపురం, మేజర్‌న్యూస్: సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఫిబ్రవరి 26 నుండి ఈ నెల 1వ తేది వరకు సేన్సిటైజేషన్ ఆఫ్ న్యూ క్రిమినల్ చట్టాలపై 2023 అవగాహన సదస్సు (శిక్షణ) కార్యక్రమం జరిగింది. ఈ సదస్సుకు ఏపీ, తెలంగాణ, ఒరిస్సా, పాండిచ్చేరి,కేరళ తదితర రాష్ట్రాల నుండి ఐపీఎస్ అధికారులు, డీఎస్పీలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ తో కలిపి మొత్తం 50 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతీయ న్యాయ సమ్మిహిత, భారతీయ సాక్ష్య అధినయం, భారతీయ నాగరికత సురక్ష సమ్మిహిత తదితర నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన ( శిక్షణ) ఇవ్వడం జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న మార్కాపురంకు చెందిన ఆరవ అదనపు జిల్లా న్యాయస్థానం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపిపి)ఆర్ బాలు నాయక్ కు ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కో ఆర్డినేటర్ రాజ్ కుమార్ ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్. బాలు నాయక్ మాట్లాడుతూ నూతన క్రిమినల్ చట్టాలపై జరిగిన అవగాహన సదస్సు ద్వారా నేర్చుకున్న పాఠాలు భవిష్యత్తులో తనకు ఎంతో ఉపయోగ పడుతాయని ఆశిస్తున్నానని అన్నారు. అంతేగాకుండా వివిధ రాష్ట్రాలకు చెందిన ఉన్నత అధికారుల సహచర్యంలో శిక్షణ పొందడం మంచి అనుభూతిని కలిగించిందని ఏపీపి బాలు నాయక్ ఆనందం వ్యక్తం చేశారు.



## ఏపీజిబి బ్యాంక్ క్విజ్ పోటీలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో 'ఫైనాన్స్ లిటరసీ అవేర్నెస్ ప్రోగ్రాం' బొద్దికూర పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీలు బొద్దికూర పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వి.సంజీవరావు, ఇంచార్జీ హెచ్ఎం వి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సిబ్బంది నేతృత్వం, ఆధ్వర్యంలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు 5గ్రూపులను ఏర్పరిచి క్విజ్ నిర్వహించారు.ఈ క్విజ్‌లో సబ్జెక్ట్ పశ్నలు, జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు, కరెంట్ అఫైర్స్, బ్యాంక్ సంబంధ ప్రశ్నలతో నిర్వహించారు. ఈ క్విజ్‌లో హరిత గ్రూప్ వారు ప్రధమ స్థానంలో, కేశవ గ్రూప్ వారు ద్వితీయ స్థానంలో విజేతలు కాగా వారికి బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్, పులి ప్రసాద్ రెడ్డి ఎంపీటీసీ, బాల కోటయ్య, యోగి రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది, చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.



## మెప్మా ఉద్యోగుల నూతన కార్యవర్గం నియామకం

చీమకుర్తి, మేజరన్యూస్: జిల్లా మెప్మా ఉద్యోగుల నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగినది .ప్రకాశం జిల్లా ప్రెసిడెంట్‌గా కాటమాల రాణి, సెక్రటరీగా బొప్పరాజు వెంకట్, ట్రెజర్‌గా ఆలూరి చిరంజీవి, వైస్ ప్రెసిడెంట్‌గా ఎ.ప్రసాద్, జాయింట్ సెక్రటరీ సి.హెచ్. రూపా లక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మెప్మా ఉద్యోగుల నూతన కార్యవర్గం ప్రకాశం జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ తేళ్ల రవికుమార్‌ని ఒంగోలు మెప్మా కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



## మహిళలపై అత్యాచారాలు అరికట్టాలి

### - సబ్ కలెక్టర్‌కు మహిళా మోర్చా నేతలు వినతి

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని భారతీయ జనతా పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు మిర్యాల వాసుప్రియ ఆధ్వర్యంలో మహిళలపై హత్యాచారంలను మహిళలపై జరుగుతున్న దాడులను అరికటాలని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు, అసెంబ్లీ ఇన్చార్జి ఏవి సుబ్బారావు, గాయత్రి మల్లేశ్వరి, సీత, వెంకటమ్మ, రాణి, పలువురు మహిళలు పాల్గొన్నారు.



## మార్కాపురం ఎమ్మెల్యేగా అన్నాను గెలిపించుకొనేందుకు సిద్ధం

పొదిలి,మేజర్‌న్యూస్: మార్కాపురం ఎమ్మెల్యేగా అన్నా వెంకట రాంబాబును గెలిపించుకొనేందుకు వైకాపా నాయకులు సిద్ధమయ్యారు. మార్కాపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త,గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని అన్న వరం, ఆముదాలపల్లి, గోగినేనివారి పాలెం, తలమల్ల, ఉప్పలపాడు, ఏలూరు, అక్కచెరువు, తుమ్మగుంట, సూదనగుంట, ఈగలపాడు, పాములపాడు, కుంచేపల్లి గ్రామాల్లో వైకాపా మండల నాయకులు అన్నాకు మద్దతుగా విస్తృతంగా పర్యటించారు.రానున్న ఎన్నికల్లో అందరూ ఐక్యంగా పనిచేసి మార్కాపురం ఎమ్మెల్యేగా అన్నాను గెలిపించుకుందామని కోరారు.కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,కెవి రమణారెడ్డి,మాజీ ఏఎంసి ఛైర్మన్ గుజ్జుల రమణారెడి ,మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి,మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి,పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,జిల్లా ప్రధానకార్యదర్శి జి శ్రీనివాసులు,క్లాసవన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి,జిల్లా వైకాపా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి,మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల గిరిబాబురెడ్డి, ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్,మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు అనికాళ్ళ ఈశ్వరరెడ్డి,సర్పంచ్ అంబవరపు నారాయణరెడ్డి,తాతా సత్యన్నారాయణ,తలమల్లసుబ్బారావు,కొత్తూరి శ్రీను,దోర్నాల చిన్న నారాయణరెడ్డి,టెంట్‌హౌస్ సుబ్బయ్య,మాజీ అధ్యక్షులు కొత్తపులి బ్రహ్మారెడ్డి,కంబాలపాడు మాజీ సర్పంచ్,నగరపంచాయతీ బిసి సెల్ అధ్యక్షులు పులిగొర్ల శ్రీనివాస్‌యాదవ్,అనికాళ్ళ రాజారెడ్డి,ముక్కు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

పొదిలి,మేజర్‌న్యూస్ : మండలంలోని పాములపాడులో కందుల కొనుగోలు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలక్రిష్ణ ప్రారంభించారు. మార్కెట్



ధరలకే మండలంలోని 12 ఆర్‌బికేల పరిధిలో కందులను కొనుగోలు చేస్తున్నట్లు వ్యవసాయాధికారి జైనులాబ్దిన్ చెప్పారు. కందులు పండించిన రైతులు ఆర్‌బికేల ద్వారా కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని చెప్పారు. కందులు అమ్మిన మూడు రోజులకే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయటం జరుగుతుందని చెప్పారు.

# అధికార పార్టీకి దాసోహం

### - ఎన్నికల వేల అధికారపార్టీ నేత చెంతకు పోలీసులు

### - పోలీసుల తీరును ఆక్షేపిస్తున్న విపక్షాలు

కందుకూరు, మేజర్‌న్యూస్: మరి కొన్ని రోజుల్లో ఎన్నికల కోడ్ రానుంది..పోలీసులు ఎన్నికలను సజావుగా జరిపేలా చర్యలు తీసుకోవాలి కాని దానికి భిన్నంగా అధికారపార్టీ అభ్యర్థిగా ప్రకటించిన వ్యక్తి వద్దకు వెళ్లి శుభాకాంక్షలు తెలపడం చర్చినీయాంశంగా మారింది. అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు ఇన్‌చార్జ్‌గా నియమితులైన బుర్రా మధుసూధన్ యాదవ్‌ను కందుకూరు డిఎస్పీ, సిఐ, ఎస్సైలు ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో కలవడంపై సర్వత్ర చర్చినీయాంశంగా మారింది. ఎన్నికలకు కేవలం కొద్ది రోజులు ఉన్న తరుణంలో పోలీసులు రాజకీయపార్టీకి చెందిన ఇన్‌చార్జ్‌ను కలిసి ప్రజలకు ఏమి సంకేతాలు ఇస్తున్నారని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల సమయంలో తటస్థ విధానంలో ఉండి శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులు అధికారపార్టీకి దాసోహం అనేలా చర్యలు ఉన్నాయని పలువురు విమర్శిస్తున్నారు. వైకాపా ఇన్‌చార్జ్‌ను కలిసిన పోలీసు అధికారులలో కొందరు ఇటీవల ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు బదిలీపై వచ్చిన వారు ఉండటం విశేషం.





## 6న తనిఖీలలో పట్టుబడిన వాహనాల వేలం

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు ఎంవిఐ కార్యాలయంలో, ఆర్టీసి డిపోలో తనిఖీలలో పట్టుబడి ఇంకా విడుదల చేసుకోవాని వాహనాలను ఈనెల 6వ తేదిన కందుకూరు ఎంవిఐ ఆధ్వర్యంలో వేలం వేయనున్నట్లు ఎంవిఐ రఫీ తెలిపారు. వేలంలోపాల్గొనాలనుకునే వారు 5 వేల రూపాయలు డిపాజిట్‌ను ఎస్‌ఆర్‌టిఏ,కావలి పేరును చెల్లించాలన్నారు. వేలంలో వాహనం దక్కించుకున్న వారు మిగిలిన మొత్తం ,జిఎస్‌టిని చెల్లించాలనితెలిపారు. వేలంలో పాల్గొన సభ్యులు జీఎస్టీ నెంబర్ తప్పక కలిగి ఉండాలన్నారు. వివరాలకు కందుకూరులోని మోటార్ వాహనముల తనిఖీ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.



## ఐదుగురు జూదరులు అరెస్ట్

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అక్కయ్యపాలెం పొలాల గట్ల వద్ద పేకాట ఆడుతున్న సమాచారం అందడంతో చీరాల రూరల్ సిఐ నిమ్మగడ్డ సత్యనారాయణ ఆధ్వర్యంలో వేటపాలెం ఎస్ఐ జీ.సురేష్ తన సిబ్బందితో వెళ్లి పేకాడు ఐదుగురు జూదరులను అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి 42 వేల రూపాయల నగదు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాదీన పరుసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తుచే పడతామన్నారు. ఈ సందర్భంగా జూదరులను హెచ్చరిస్తూ, జూదమాడడం చట్టరీత్యా నేరమని అందుకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు.



## విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్లకు రబీ పంటపై సమీక్షా

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అక్కయ్యపాలెం రైతు భరోసా కేంద్రంలో బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ వేటపాలెం మండల విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్లకు, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లకు వ్యవసాయశాఖ ద్వారా ఈ రబి 2023-24 సంవత్సరంలో అమలవుతున్నా పథకాలపై సమీక్ష సమావేశ ము ఏర్పాటు చేశారు. అన్ని పథకాల పట్ల ఆర్‌బికే సిబ్బందికి కూలంకుషంగా దిశా నిర్దేశం చేస్తూ,ధాన్యం కొనుగోలు పై చర్చించడం జరిగినది. అందరిని బాగా వర్క్ చేసి మంచి పేరు తెచ్చుకోవాలని, నిబద్ధతతో ఉండాలని అన్నారు.ఎవరు కూడా ఒత్తిడికి గురి కాకూడదని తెలియచేశారు. ఏదైనా సమస్య ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకువొచ్చిన ఎడల త్వరగా పరిష్కరిస్తానని చెప్పారు. ఈ సమావేశానికి చీరాల సబ్ డివిడిన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (రె), చీరాల నుండి బి.ఎఫ్రాయిమ్ అధ్యక్షత వహించారు. మండల స్థాయి వ్యవసాయ సలహా మండల్ చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, వేటపాలెం వ్యవసాయ అధికారి ఐ. కాశీ విశ్వనాథ్, విలేజ్ అగ్రికల్ అసిస్టెంటెన్స్, విలేజ్ హార్టికల్చర్స్ పాల్గొన్నారు.



# 'సిద్ధం' సభను జయప్రదం చేద్దాం...

### - జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మంత్రి మేరుగ నాగార్జున

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః 'సిద్ధం' సభను జయప్రదం చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున కోరారు. శుక్రవారం రాత్రి చీమకుర్తి పట్టణంలోని బూచేపల్లి కార్యాలయంలో "సిద్ధం" కార్యక్రమానికి సంబందించి నాయకులు, కార్యకర్తలతో కలసి సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ మార్చి 10వ తేది బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం, మేదరమెట్లలో 'సిద్ధం' సభను జయప్రదం చేయాల్సిన బాధ్యత వైఎస్సార్‌పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులపై ఉందన్నారు. ఇప్పటికే సభలకు వస్తున్న జన స్పందన అద్వితీయంగా ఉందని, తమది ప్రజాప్రభుత్వం అనేందుకు ఇది నిదర్శనమన్నారు. లక్షలాది మంది మళ్లీ ముఖ్యమంత్రిగా వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే ఉండాలని కోరుకుంటున్నారన్నారు. ప్రజా ఆకాంక్షలకు ప్రతి రూపమే "సిద్ధం" సభలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, పట్టణ పార్టీ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి,పూర్ణచంద్రరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, వైఎస్సార్‌పార్టీ శ్రేణులు బారీగా పాల్గొన్నారు.



## పలు కార్యక్రమాల్లో బూచేపల్లి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మాజీ ఎమెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి శుక్రవారం పలు కార్యక్రమం లలో పాల్గొన్నారు. గడియార స్థంభం సెంటర్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ప్రారభించారు. ముండ్లమూరు జడ్.పి.టి.సి రత్న రాజు పెద్దమ్మ తాతపూడి గ్రేసమ్మ మృతి చెందాగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దర్శిలోని బ్రహ్మం గారి గుడి వద్ద పార్టీ నాయకులు చెన్న రెడ్డికి నివాళ్ళు అర్పించారు. ఆయన వెంట వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడిపాటిపల్లిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గుడిపాటిపల్లి పంచాయతీలోని బూత్ నెంబర్ 33లో ఏభవిష్యత్తు కి గ్యారెంటీ ఏకార్యక్రమం ను ప్రారంభం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి



వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి కారేంపూడి వెంకటేశ్వర్లు, మండల పార్టీ ఉపాధ్యక్షులు మోటాటి సుబ్బారెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగ కాశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ముక్కు వెంకటేశ్వర్లు రెడ్డి, తెలుగు రైతు అధ్యక్షులు గుంటక నర్సింహా రెడ్డి, ఐటీడీపి నాయకులు నల్లబోతుల నాగరాజు, గోనా చక్రి, తెలుగు యువత అధ్యక్షులు పొదిలి కాశీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్మి కాంపోస్ట్, వర్మివాష్ తయారీ విధానంపై విద్యార్థులకు అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అక్కయ్యపాలెం గ్రామ పంచాయతి పరిధిలోని లక్ష్మి పురం నందు ప్రొటెక్ట్ సంస్థ అధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ఔషధ సుగంధ మొక్కల బోర్డ్ గుంటూరు వారి సౌజన్యం తో నిర్వహిస్తున్న నర్సరీనీ ఆంధ్ర క్రిస్టియన్ కాలేజి( ఏసి కాలేజీ) గుంటూరు నుండి 25 మంది విద్యార్థులు అధ్యయన పర్యటన నిమిత్తం సందర్శించగా వారికి నర్సరీ ప్రైమరీ బెడ్స్ నిర్వహణ, బెడ్స్ ఫర్మేషన్, ఔషద విత్తనాలు, నారు సేకరణ వివరాలు వాటరింగ్, సేంద్రియ ఎరువులు యాజమాన్యలతో పాటు వర్మి కంపోస్టు, వర్మీ వాష్ తయారీ విధానంపై క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర క్రిస్టియన్ కాలేజి బోటనీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ పెబే షారా లెక్చరర్స్ పాల్గొన్నారు.



## చంద్రన్న పాలనలోనే అభివృద్ధి సాధ్యం

### - సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డి చింతల, వాలిచర్ల పంచాయతీలో శంఖారావం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ మోదు చేస్తున్న సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి వాలిచర్ల యూనిట్ ఇన్చార్జి దేవి రెడ్డి రాజారామిరెడ్డి రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆంధ్రప్రదేశ్ రాజధాని లేని రాష్ట్రంగా నిలిచిందని రాబోయే రోజుల్లో మన అమరావతి రాజధాని పూర్వవైభం వస్తుందని ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి ఓటు రూపంలో జగన్మోహన్ రెడ్డికి తగిన గుణపాఠం నేర్పాలని అన్నారు రహదారులు గుంతల మయమై పోతున్న సంక్షేమ అని చెప్పి బటన్ నొక్కి పప్పులు, బెల్లంలా పంచి ఎస్సీ పథకాలను నిర్వీర్యం చేసి ఎస్సీల కడుపు కొట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అత్యధిక మెజార్టీ తెచ్చి నవ్యాంధ్రప్రదేశ్ కు తోడ్పడుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో దొడ్డిచింతల గ్రామ పార్టీ అధ్యక్షులు కోటపాటి శ్రీను, రామయ్య, మనపాటి శీను, గాదె జయరాం రెడ్డి, వాలిచర్ల గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు కోళ్లమూడి శివశంకర్ రెడ్డి, కోళ్లమూడీ కృష్ణారెడ్డి, గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.





## తూ..తూ.. మంత్రంగా పౌరహక్కుల దినోత్సవ సభలు

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని అబ్బాయిపాలెం గ్రామం ఎస్సీ కాలనీలో జరిగిన పౌరు హక్కుల దినోత్సవ సభ తూతూ మంత్రంగా నిర్వహించారాని దళిత నేత జి.ప్రేమ్ కుమార్ అన్నారు. ప్రతి నెల ప్రభుత్వం నిర్వహిస్తున్న పౌర హక్కుల దినోత్సవంసభలు ప్రతి నెల చివర రోజున మండలముఖ్య అధికారులందరు అందరూ హాజరు కావాలని జీవో ఎమ్మెస్ నెంబర్ 105,106 ఉన్న జిల్లా కలెక్టర్ జి.ఓ అమలు చేస్తున్నప్పటికీ పౌర హక్కుల దినోత్సవ సభకు ముఖ్యమైన మండల అధికారులు ఎవరూ హాజరు కావడం లేదని, వారి కిందిస్థాయి అధికారులు పంపిస్తే గ్రామలో దళితువాడ ఉన్న దళితులసమస్యలను పరిష్కరించక పోగా మండల అధికారితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని తప్పుకుంటున్నారు. పౌరహక్కుల దినోత్సవ సభలు అంటే తెలియని అధికారులు పంపించి దర్శిమండలంలో వివిధ గ్రామాల్లో దళితవాడలలో మంచినీటి సమస్య దళితులు చనిపోతే స్మశాన సమస్య, మౌలికవసతులు గ్రామాలలో దళితులు ఎదుర్కొనే చిన్న సమస్యలను కూడా పరిష్కారం చూపటం లేదని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు మాట్లాడుతూ వచ్చే నెల నుండి అట్లా జరగకుండా గ్రామాలలో ముందస్తు సమాచారం ఇచ్చే విధంగా మండల ముఖ్యమైన అధికారులతో మాట్లాడి మండలఅధికారులు అందరూ హాజరై విధంగా చర్యలు తీసుకొని వారి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చూసుకుంటామని హామీతో సమస్య సద్దు మానిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రదళిత సేన దర్శినియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాచపూడి మోషే,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రెటరీ పవన్, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ కొత్తపల్లి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా : ముత్తుముల



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని ఆకవీడు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి టిడిపి జనసేనల ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ సెక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి, గతంలో తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశానని రాబోయే ఎన్నికల్లో టిడిపి జనసేనల ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేసే తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే గ్రామాల్లో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చిన స్థానికంగా అందుబాటులో ఉండి మీఇంటి బిడ్డగా సమస్యలను పరిష్కరిస్తానని, రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటికె యోగనంద్, వైస్ సర్పంచ్ రసూల్ ప్రధాన కార్యదర్శి యాసం లక్ష్మిరెడ్డి, సూర ఆదినారాయణ రెడ్డి, నీలి రామకృష్ణ, సూర సత్యం రెడ్డి, కడియం సుబ్బయ్య, మాజీ ఎంపీపీ రెడ్డి కాశిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నాయబ్ రసూల్, జేపీ చెరువు ఎంపీటీసీ జట్టి వెంకటేశ్వర్లు, సూర రంగస్వామి రెడ్డి, యడవల్లి సర్పంచ్ భవనం శ్రీధర్ రెడ్డి, తోకల శ్రీనివాసరావు, నిబ్బరగండ్ల రామచంద్రరెడ్డి, అమ్మిశెట్టి సత్యమయ్య, గువ్వ పిచ్చయ్య, మస్తాన్, జెపి చెరువు విద్యా కమిటీ చైర్మన్ ఖాసీం వలి, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం డానియేలు, బాషా, భారీ ఎత్తున టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలి

### నారాయణ జూ. కళాశాలలో పరీక్ష తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో జరుగుచున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సజావుగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేలా పటిష్టంగా అన్నీ ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఒంగోలు నగరంలోని నారాయణ జూనియర్ కళాశాలను సందర్శించి జరుగుచున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలను పరిశీలించారు. కళాశాలలో పరీక్షలు జరుగుచున్న అన్నీ రూములను పరిశీలించడంతో పాటు సీసీటీవీ కంట్రోల్ రూమును కూడా పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్, చీఫ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలను ఈ రోజు నుంచి మార్చి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో 69పరీక్ష కేంద్రాల్లో 44,733మంది విద్యార్థులు పరీక్షలకు హాజరగుచుండగా, అందులో 21,570 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు కాగా, 23,163 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు ఉన్నారన్నారు. పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా అవసరమైన పోలీసు బందోబస్తు పటిష్టంగా చేపట్టడంతో పాటు పరీక్షా కేంద్రాలకు దగ్గరలో వున్న జెరాక్స్ సెంటర్స్‌ను మూసివేయడం, పరీక్షలకు హాజరగు విధ్యార్ధులను క్షుణ్ణంగా చెక్ చేసి పరీక్షా కేంద్రాలకు అనుమతించడం వంటి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి హాల్లో ఇద్దరు ఇన్విజిలెటర్స్ వుండేలా చర్యలు తీసుకోవడం అలాగే, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని జిల్లా, రాష్ట్ర కంట్రోల్ రుములకు అనుసంధానం చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. పరీక్షలు అయ్యేంతవరకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వుంటూ అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ వెంట నారాయణ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ మాధవరావు పాల్గొన్నారు.

# మీకు ఏ కష్టం రానివ్వను

### 4వ విడత వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే బాలినేని



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మీకు ఏ కష్టం రానివ్వను, మీ సంక్షేమం, అభివృద్ధే వాసన్న ధ్యేయమని మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. వైయస్సార్ ఆసరా పథకం నాలుగో విడత కింద 9కోట్ల43లక్షల57 వేల రూపాయలు చెక్కును ఎస్హెచ్జి గ్రూప్ మహిళలకు పంపిణీ చేశామన్నారు. శుక్రవారం మండల రెవెన్యూ కాంప్లెక్స్ ఆవరణలో నాలుగో విడత మహిళలకు వైయస్సార్ ఆసరా కింద చెక్కులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడ్వైజరీ బోర్డ్ చైర్మన్, ఎంపీటీసీ ఆళ్ల రవీంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం హయాంలో రుణమాఫీ చేయకుండా పసుపు కుంకుమ పేరుతో పదివేలు రూపాయలు పంపిణీ చేసి ఓడిపోయిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పథకాన్ని మహిళా సంక్షేమానికి వర్తించేలా చేశారని మాది మహిళా పక్షపాత ప్రభుత్వము అని బాలినేని అన్నారు. సమస్యల పరిష్కారంలో ప్రజల వైపు నిలబడతానని మాట ఇచ్చారు. టిడిపి ప్రభుత్వ హయాంలో బకింగ్ హామ్ కెనాల్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయకపోవడం వల్లే నిధులు వెనక్కి వెళ్ళాయని, రూ.40లక్షల సొంత నిధులు వెచ్చించి వంతెనపై కంకర వేయడం జరిగిందన్నారు. ఎస్‌హెచ్‌జి గ్రూప్ మహిళలకు 4 విడతలలో దాదాపు 38 కోట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బాలినేని సతీమణి శచీదేవి, డిఆర్డిఏ పిడి వసుంధర రెడ్డి, మాజీ ఎంపీపీలు వాయల మోహన్రావు, బలగాని శ్రీనివాసరావు, కెనరా బ్యాంక్ మేనేజర్, ఏసీ విజయలక్ష్మి, ఏటీఎం రజియా సుల్తానా బేగం, తాసిల్దార్ హేమంత్ కుమార్, ఎంపీడీవో ఫణి కుమార్ నాయక్, వైసిపి ఎంపీటీసీలు, సర్పంచులు, వైసీపీ పార్టీ యువ నాయకులు తంబి కాంతారావు, నూతన మండల వైసీపీ అధ్యక్షులు డాక్టర్ రాఘవరావు, శివాజీ, బండి శ్రీను, తంబి సురేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి జనసేనలో ఇమ్మడి కాశీనాథ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గం నందు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు 'ఇంటింటికి జనసేన' కార్యక్రమంలో మార్కాపురం పట్టణం నందు పుల్లరామ్ సింగ్ బజార్, శ్రీనివాస థియేటర్ ఏరియా, తర్లుపాడు మండలం సూరేపల్లి గ్రామం, తుమ్మల చెరువు గ్రామం, పొదిలి మండలం కాటువారిపాలెం నందు పర్యటించి జనసేన, టీడీపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని అలాగే రానున్న ఎన్నికల్లో జనసేనపార్టీ కార్యచరణ గురించి ప్రజలకు మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, పిచ్చయ్య, మట్టం శ్రీను, వెంకటేశ్వర్లు, పిచ్చెమ్మ, యర్రంశెట్టి శేఖర్, బొర్రయ్య మేస్త్రీ, జలుకూరి శ్రీనివాసులు, ఇ.శ్రీను, ఖాజావలి, కాణాల శ్రీనివాసులు, పసుపులేటి నరసింహులు, తిప్పనబోయిన కోటయ్య, వెంకట లక్ష్మమ్మ, గుండెబొమ్ము.శ్రీను, యాదగిరి.శివ, కిషోర్, బాబు, శ్రీకాంత, షేక్.రసూల్, సయ్యద్.ఖాసింవలి, షేక్.ఇబ్రహీం, సయ్యద్.రహంతుల్లా, షేక్.జిలానీ, షేక్.మహమ్మద్, సయ్యద్.జాకీర్, పగడాల ఆదినారాయణ, శిరిగిరి సాయి క్రిష్ణ, శిరిగిరి ఆదిత్య, శివ సింగ్, బొందిలి అనిల్ సింగ్, షఫీ, శిరిగిరి చలపతి, జలూకూరి రమణ, చరణ్ సింగ్, బాలాజీ సింగ్, శివ కోటి సింగ్, వన్నెబోయిన బ్రహ్మం, నందిగాం శ్రీను, సంగటి వెంకటేశ్వర్లు, నందిగాం శివ, గురు, నందిగాం రవి, శ్రీనివాసులు, లక్ష్మణ్, నరేంద్ర, వెంకట నారాయణ ,దుర్గాప్రసాద్, శ్రీను, సుబ్బారావు, ప్రసాదు, రాముడు, జనసేన వీర మహిళలు పూజా లక్ష్మీ, బొందిలి బాలాబాయి, లక్ష్మీ, లీలా వతి, సరస్వతి, రమణ, ఆది లక్ష్మమ్మ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో సవరణల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితాలో సవరణల కోసం వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సి.ఈ.ఓ) ముఖేష్ కుమార్ మీనా పునరుద్ఘాటించారు.శుక్రవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు వచ్చిన క్లెయిమ్స్ వారం రోజులు దాటినవి 6,200ఉన్నాయని చెప్పారు. వీటిని సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్.ఎస్.టి., వి.వి.టి. వంటి టీములకు ఇప్పటికే శిక్షణ పూర్తి చేశామని కలెక్టర్ వివరించారు. ఫొటో గుర్తింపు కార్డులు త్వరగా పంపిణీ, ఎన్నికల సమయంలో సమగ్ర పర్యవేక్షణ కోసం జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు, జిల్లానోడల్ ఆఫీసర్ల నియామకం, తదితర అంశాలపైనా సి.ఈ.ఓ. సమీక్షించారు. సమావేశంలో జిల్లా ఎన్నికల విభాగ సూపరిం టెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన ఆత్మీయ సమ్మేళనం పోస్టర్స్ ఆవిష్కరణ



పర్చూరు, మేజర్‌న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ కేంద్రంలో మార్చి 7వ తేదీ న నిర్వహించ గిరిజన ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కోసం పర్చూరులో గిరిజన ఆత్మీయ సమ్మేళనం పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుమల శెట్టి శ్రీనివాసరావు, పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ సంశుద్దిన్, అగ్నిగుండాల కృష్ణ, నల్లబోతుల శీను, మల్ల శీను, ఇండ్ల శ్రీనివాసరావు, వంటినేని ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, చంచమ్మ , బాబు, కోటేశ్వరరావు, ఆంజనేయులు, శ్రీను, వెంకటేశ్వర్లు, కుమార్, శోభన్, కట్ట శీను, మల్లికార్జున రావు,జీవన్ తరిదులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ ప్రతిభా పరీక్షల్లో సత్తా చాటిన పందిళ్లపల్లి విద్యార్థులు

వేటపాలెం, మేజర్‌న్యూస్: జివైఎస్ స్వామినాథన్ సైన్స్ డే టాలెంట్ టెస్ట్ సందర్భంగా ఈ నెల 25 ఆదివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రతిభా పరీక్షల్లో మండలాల వారీగా విజేతలను ప్రకటించగా వేటపాలెం



మండలంలోని పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సీనియర్స్ జూనియర్ విభాగాలలో ప్రథమ ద్వితీయ స్థానాలను కైవసం చేసుకోవడం జరిగింది. బుధవారం నాడు చీరాల డిప్యూటీ ఎడ్యుకేషన్ అధికారి ఆర్ శ్రీనివాసులు విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలను మెడల్స్‌ను అందజేయడం జరిగింది. సీనియర్ విజేతలు ప్రథమ బహుమతి దోగుబత్తి వర్షిత కృష్ణ (నైన్త్ క్లాస్), ద్వితీయ బహుమతి గుంటూరు యామిని యోజిత, జూనియర్స్ విజేతలు ప్రథమ బహుమతి పింజల జోత్స్న ద్వితీయ బహుమతి పిచ్చుక గగన్ దీపక్ సాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వరరావు, యు వేణుగోపాల్, లలితా పరమేశ్వరి, భవానీ దేవి, చైతన్య, నారాయణ, శివశంకర్, శేఖర్, విజయవర్ధన రాజు, నాగరాజు, రత్నం, నరసింహం, శారద, డేవిడ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజేతలను అభినందించారు.

## డ్వాక్రా మహిళల ఆత్మీయ సమ్మేళనంలో కరణం వెంకటేష్

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం ప్రసాద్ నగరంలోని డ్వాక్రా మహిళల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కో ఆప్షన్ షేక్ కబీర్, శర్మ, పాకల శ్రీను, ఏపీఎం శ్రీనివాసులు, డ్వాక్రా మహిళలు, విఓఎల్‌లు తదితర నాయకులు పాల్గొన్నారు.



## సగిలేరు నదిలో పెరిగిన కంపచెట్లు, పూడిక తొలగింపు

**- సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కుందూరు**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సగిలేరు నది కంప చెట్లతో అడవిని తలపిస్తుంది. గతంలో రెండు సార్లు వాగు ముంపునకు గురై వాగుకు సమీపంలోని ఇండ్లు మునిగి పోయి చాలా మంది ఇబ్బందులకు గురై ఆస్తి నష్టం జరిగింది. మార్కాపురం ఎమ్మెల్యే గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ



సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లిన వెంటనే ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తాను అని చెప్పి సగిలేరు నదిలో పెరిగిన కంపచెట్లు, పూడిక తొలగింపు కార్యక్రమంను ప్రారంభించారు. సమస్య పైన తక్షణమే స్పందించిన మార్కాపురం ఎమ్మెల్యే గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంను గుళ్ల రామకృష్ణ రెడ్డి, రవి, సునీల్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించాలి

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర, యువత భవిష్యత్తు కోసం టిడిపి, జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించాలని టిడిపి నాయకులు పూసల ఆంజనేయులు కోరారు. మండలంలోని పోతవరంలో ప్రతి పల్లెకు టీడీపీ ప్రజా యాత్ర కార్యక్రమంను, ఏనుమొలు రమనయ్యా అధ్యక్షతన జరిగింది. పూసల ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ కోసం, నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కూటమిని గెలిపించాలి అని కోరారు. టీడీపీ ప్రకాశం మాజీ లీగల్ సెల్ అధ్యక్షులు పరిటాల సురేష్ మాట్లాడుతూ రాష్టాన్నికి తీవ్ర మైన అన్యాయం జరిగింది అని, రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా, చేసారు అని, యువతకు ఉద్యాగాలు రావాలి అంటే టీడీపీ గెలుపు ముఖ్యం అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ గాలి వీస్తుంది అని, ఈ అరాచక పాలనకు చరగీతం పాడుడామఅని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల సుబ్బలక్ష్మయ్య, యెనుమల ఏడు కొండలు, అనీల్, సుబ్బారావు,



గ్రామస్తులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

**- ఏఐటియుసి డిమాండ్**

మార్కాపురం, మేజర్‌న్యూస్: భవన నిర్మాణ కార్మిక మార్బుల్ సంఘం సమావేశం ( ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో శుక్రవారం పూల సుబ్బయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎఐటియుసి నాయకులు అందే నాసరయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి షేక్ ఖాసింలు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, కార్మిక సంక్షేమ పథకాలు అమలుపరచాలని, పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్స్ 1,32,000 అప్లికేషన్స్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ద్వారా ప్రభుత్వం తీసుకున్న రూ.1200 కోట్లు వెంటనే తిరిగి ఇవ్వాలని, విధి నిర్వహణలో మృతి చెందిన కార్మిక కుటుంబానికి ఎక్స్ గ్రేషియా క్రింద రూ.5 లక్షలు, యాక్సిడెంట్స్ ప్రమాదంలో మరణించిన వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మిక మహిళలకు కాన్పు



సమయంలో లక్ష రూపాయలు ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఎఐటియుసి నాయకులు అందే నాసరయ్య, ఎస్‌కె కాశింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా, నాయకులు శ్రీరామ్ వెంకటేశ్వర్లు, ఎం.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డా.కే.బాలరాజుపై వెంటనే చర్యలు తీసుకోవాలి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తరచూ సమస్యలు వస్తుండడం వల్ల ఇటీవల స్థానిక ఎమ్మెల్యే, ఎంపిడిఓ తనిఖీలు నిర్వహించడం జరిగింది. కానీ సమస్యలు తీవ్రస్థాయి కావడంతో వైద్య సిబ్బంది నిరసన గళం విప్పి డాక్టర్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలంటూ



ధర్నాకు దిగారు. గ్రేడ్ 2 డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కే.బాలరాజు సిబ్బందిని ముఖ్యంగా మహిళా సిబ్బందిని అనుచిత వ్యాఖ్యలతో ఇబ్బందులు పెట్టడం పరిపాటిగా మారిందని డాక్టర్ సిబ్బందినే కాకుండా రోగులపై కూడా తరచూ గొడవలకు దిగడంతో ఆసుపత్రికి రోగులు రావడం తగ్గిపోయిందని వాపోయారు. పోలీస్ వారికీ పిర్యాదు చేయడంతో పాటు, వైద్యాధికారుల దృష్టికి తీసుకుపోయిన అతని ప్రవర్తనలో మార్పు రాలేదని జిల్లా వైద్యాధికారులు స్పందించి తగు పరిస్కారం చూపాలని కోరుతూ, లిఖిత పూర్వక పత్రం జిల్లా వైద్యాధికారికి ఇస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభం అయ్యాయి. పట్టణంలో అధికారులు ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, డి.వి.ఎస్.గీతాంజలి, గౌతమి, ఝాన్సీ, లేయోల కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలు వద్ద ఎటువంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివన్నారాయణ పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశారు. శనివారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు మొదలు అవుతాయి.





## జలీల్‌కు వెంకటేష్ ఘన నివాళి

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని మార్కెట్ సెంటర్ షేక్ జలీల్ నిన్న రాత్రి దేశాయిపేట వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆదివారం వారి ఇంటికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన చీరాల వైఎస్సార్‌సిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ మాట్లాడుతూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులను పరామర్శించిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, అందే కృష్ణ, పులి వెంకటేశ్వర్లు, జిడుగు మస్తాన్, షేక్ ఖాదర్, బండికళ్ళ నరేష్, షేక్ కజ్జి, అందే రాజేష్, షేక్ హాలీ, నాని తదితర నాయకులు పాల్గొన్నారు.

## అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం

మార్టూరు, మేజర్‌న్యూస్: యద్దనపూడి మండలం గన్నవరం గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొల్లా వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతినీ పురస్కరించుకొని శుక్రవారం వారి భార్య కొల్లా సింగమ్మ, కుమారుడు కొల్లా శ్రీనివాసరావు,



కోడలు జ్యోతి, మనుమడు రేవంత్ కృష్ణ,మనమరాలు వందన సాయి మార్టూరులోనే అమ్మ ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కొల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## హనుమాన్ 50 రోజుల వేడుక



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో కె.నిరంజన్ రెడ్డి నిర్మించిన హనుమాన్ సినిమా శుక్రవారంతో 50 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఒంగోలులోని గోరంట్ల మల్టీప్లెక్స్ థియేటర్లో ప్రొప్రైటర్ గోరంట్ల వీరనారాయణ బాబు కేక్ కట్ చేసి హీరో తేజ అభిమానులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో రిప్రసెంటేటివ్ నాగిశెట్టి మధు, ఈర్ల వెంకట్రావు, రాజు, కోటయ్య, థియేటర్ సిబ్బంది మహేష్, శ్యామ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై ప్రజలకు అవగాహన ర్యాలీ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమము గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి బాపట్ల బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని ఎస్ విజయమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుశీల్ నర్సింగ్ స్కూల్ విద్యార్థులు, పేర్లి సునీల్ కుమార్ నర్సింగ్ స్కూల్ విద్యార్థులు, అన్నవరం వారి ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, వైద్య ఆరోగ్యశాఖ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, తదితర వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ మార్చి 3వ తేదీ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో వ్యాధి రాకుండా రెండు చుక్కలు పోలియో నోటి ద్వారా పెంచవలసిందిగా ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా శాఖ అధికారి వై రాజ్ కుమార్, డాక్టర్ సౌజన్య, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, బాపట్ల హెల్త్ సూపర్వైజర్ రాంబాబు, డిప్యూటీ డెమో బి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్విస్‌లో ప్రత్యేక శిబిరం ప్రారంభం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని వెంగముక్కపాలెం లో క్విస్ కాలేజ్ అఫ్ ఫార్మసీ ఏన్ఎస్ఎస్ యూనిట్ వారి ఆధ్వర్యంలో ప్రతేక్య శిబిరాన్ని వారంరోజులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి , వైస్ చైర్మన్ డా గాయత్రి తెలియజేశారు. శుక్రవారం తొలి రోజు జాతీయ సేవ పథకం శిబిరాన్ని ఒంగోలు నగర మేయర్ శ్రీమతి గంగాధ సుజాత గారు ప్రారంభించారు. అనంతరము క్విస్ కాలేజీ యూత్ రెడ్ క్రాస్ తరుపున ప్రకాశం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైజెనిక్ కిట్స్, తర్పలిన్ పట్టలు మదర్ థెరిసా కాలనీ పేద వారికీ పంపిణీ చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డా.డీ దక్షిణామూర్తి తెలియజేశారు. మేయర్ మాట్లాడుతూ ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్విస్ విద్యాసమస్థల యజమాన్యానికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ప్రకాశం రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, కో కోఆర్డినర్ సెంటెన్, మరీనా అంజి రెడ్డి, వార్డ్ పెద్దలు విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏన్ఎస్ఎస్ అండ్ యూత్ ఐ ఆర్‌సి ఎస్ కోర్డినేటర్ ధనమూర్తి పర్యవేక్షింశారు.

# యుపీలో రాజ్యాంగానికి యోగి సర్కార్ తూట్లు: ఉద్దండి మల్లిఖార్జున

- ◆ బాలుడి మృతికి కారులైన వారిని కఠినంగా శిక్షించాలి
- ◆ జిల్లా కలెక్టర్‌కి కాంగ్రెస్ ఎస్సీ విభాగం నేతలు వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉత్తరప్రదేశ్లో దళిత, గిరిజన, ముస్లిం, మైనార్టీ వర్గాలకు రక్షణ కరువైయ్యిందని, అంబేద్కర్ రాజ్యాంగానికి యోగి సర్కార్ తూట్లు పొడుతుస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిఖార్జునరావు ధ్వజమెత్తారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటులో తలెత్తిన వివాదంలో జరిగిన కాల్పుల్లో బాలుడు అకారణంగా మరణించారని, బాలుడీ మరణానికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఉద్దండి మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో నేతలు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మల్లిఖా ర్జునరావు మాట్లాడుతూ ఉత్తరప్రదే శ్‌లోని రాంపూర్ జిల్లా సిలైబార గ్రామంలో పార్కు దగ్గర అంబేద్కర్ విగ్రహం పెట్టేదా నిమిత్తం ఘర్షణ చోటు చేసుకున్న నేపథ్యంలో పోలీసులు అదుపు చేయాల్సిన పరిస్థితుల్లో పదో తరగతి పరీక్షలు రాసి ఇంటికి వెళుతున్న సుమేష్ అనే 17 ఏళ్ల విద్యార్థి పోలీస్ కాల్పుల్లో మరణించడం బాధాకరం. పిల్లవాడి బాడీని పోస్టుమార్టం చేయకుండా, ఎలాంటి సాక్ష్యాలు లేకుండా బరియల్ చేయటం జరిగింది. యోగి ఆదిత్యానంద సీఎం పదవి చేపట్టిన దగ్గర నుంచి ఉత్తరప్రదేశ్లో దళిత, గిరిజన, ముస్లిం, మైనార్టీ వర్గాలకు రక్షణ కరువైయ్యిందన్నారు. ఆ పిల్లవానికి జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ అలానే అక్కడ ఉన్న ప్రభుత్వ అధికారులైన పోలీసులు కానీ రెవెన్యూ సిబ్బంది గాని జ్యుడీషియల్ మే స్టేట్‌లు గాని ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. సిట్టింగ్ జడ్జి చేత ఈ విషయాన్ని ఎంక్వయిరీ చేయించి అక్కడ అధికారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. క్రిస్టియన్, ముస్లిం, దళితులపై గిరిజనులపై అఘాయి త్యాలు మాన భంగాలు కాల్పులు ఇవన్నీ జరుగుతున్న ఇవేమీ పట్టనట్టు వ్యవహరించటం పట్ల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అలాగే తక్షణమే యోగి ఆదిత్యానంద్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సెక్రటరీ దేవి రెడ్డి ఆదినారాయణ రెడ్డి, మీడియా స్పోక్ పర్సన్ మనం ప్రసన్నరాజు, ఒంగోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెలగలపూడి బుజ్జి, కొండేపి నియోజకవర్గ ఎస్సీ నాయకుడు బత్తుల శాంత పాల్‌లు తదితరులు ఉన్నారు.

# షెడ్యూల్డ్ కులాల రాజ్యాంగ హక్కుల్ని కాలరాసేందుకే వర్గీకరణ చిచ్చు

ఒంగోలు, మేజర్‌న్యూస్: షెడ్యూల్ కులాల హక్కుల్ని కాలరాసేందుకే ఆరిన వర్గీకరణ చిచ్చుని ఆర్ఎస్ఎస్, బిజెపిలు మళ్ళీ రగిలించాయని మాల మహాసభ జాతీయ అధ్యక్షులు మల్లెల వెంకట్రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఒంగోలులోని నీలం నాగేంద్రరావు (దళిత హక్కుల పరిరక్షణ సమితి) కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక మాలల సింహగర్జన పోస్టర్ను వెంకటరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లెల వెంకటరావు మాట్లాడుతూ మంద కృష్ణ మనువాదుల ఉచ్చులో చిక్కుకుని, షెడ్యూల్డ్ కులాలు కూర్చున్న కొమ్మను నరుకుతున్నాడన్నారు. అంటరాని కులాల పట్ల మతోన్మాదుల కపట ప్రేమను అర్థం



చేసుకోలేని మంద కృష్ణ, తన జాతి ప్రయోజనాలతో పాటు, దేశంలోని 1286 షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్లకు చేటు తెచ్చాడన్నారు. ఎస్సీ ఎస్టీలను అణిచివేసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీలు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టుపై, ఎస్సీ రిజర్వేషన్లపై విషం చిమ్ముతూనే ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ యాక్టు దుర్వినియోగం అయిందనే పేరుతో, సుప్రీంకోర్టు 2017లో ఎస్సీ ఎస్టీ కేసుల్లో నిందితుల తక్షణ అరెస్టు కూడదని, ప్రాథమిక దర్యాప్తు తప్పనిసరని స్పష్టం చేస్తూ ఇచ్చిన తీర్పును వెంకట్రావు గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ చట్టాన్ని నీరుగార్చేందుకు నాడు, ఎస్సీ ఎస్టీ యాక్ట్ మేరకు నమోదయ్యే కేసుల్లో దర్యాప్తుకు సంబంధించిన మార్గదర్శకాలను సుప్రీంకోర్టు జారీ చేసిందన్నారు. మోడీ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ కాంపోనెంట్ నిధులు, చట్ట సభల్లో ఎస్సీ ఎస్టీల సీట్లు పెరగకుండా 2021 సెన్సెస్ జరపలేదన్నారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయడం లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటుపరం చేశారన్నారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు లేవన్నారు. మనువాదుల కుట్రల్ని అడ్డుకోకుంటే, ఆత్మగౌరవం కోసం ప్రశ్నించకుంటే, షెడ్యూల్డు కులాల రాజ్యాంగ హక్కులు చరిత్రలో కలసిపో తాయన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు వేలూరి శ్రీనివాసరావు, కాకుమాను రవి, దార్ల కోటేశ్వరరావు, మాధవ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చిన చంద్రశేఖర్



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని వేసవికాలం సమీపించడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి త్రాగు నీటికి అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్న పెద్ద దోర్నాల బీసీ కాలనీ, ఇండియన్ పెట్రోల్ పంపు సమీపంలోని ప్రజలు మంచినీటి ఎద్దడితో అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ పెద్ద దోర్నాల సర్పంచ్ చిత్తూరు హారిక, ఉప సర్పంచ్, డి.రసూల్, పెద్ద దోర్నాల సొసైటీ చైర్మన్ వెన్న కాశిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడంతో పెద్ద దోర్నాల వైఎస్ఆర్సిపి నాయకులు ఎర్రగొండపాలెం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ దృష్టికి తీసుకుని వెళ్ళటంతో ప్రజల కష్టాలను గుర్తించిన ఎర్రగొండపాలెం వై.సి.పి సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ సహృదయంతో సానుకూలంగా స్పందించి తన సొంత నిధులు వెచ్చించి ఇండియన్ పెట్రోల్ పంపు వెనుక వైపున ఉన్న ప్రజలకు రూ.లక్షా యాభైవేల వ్యయంతో బోర్ వేయించి మరమ్మత్తులకైనా ఖర్చులు తానే భరించారు. అదేవిధంగా స్థానిక వడ్డెర కాలానికి చెందిన ప్రజలు కూలినాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమకుత్రాగటానికి మంచినీళ్లు లేకపోవడంతో కూలి పనులకు కూడా వెళ్లలేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నామని మండల నాయకులకు తెలియజేయడంతో తాటిపర్తి చంద్రశేఖర్ తన సొంత నిధులు రెండు లక్షల రూపాయలు వెచ్చించి వెలుగొండ ప్రాజెక్టు అతిథి గృహం వద్ద నూతనంగా బోర్ పాయింట్ వేయించిప్రజల దాహార్తి తీర్చారు. ఈ సందర్భంగా బీసీ కాలనీ ప్రజలు ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త చంద్రశేఖర్‌కు, పెద్ద దోర్నాల వైఎస్ఆర్సిపి నాయకులు గంట వెంకటరమణారెడ్డికి, సొసైటీ చైర్మన్ వెన్న కాశిరెడ్డికి, ఉప సర్పంచ్ డి రసూల్ కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏదుల పేరారెడ్డి, షేక్ ఇస్మాయిల్, వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండల అధ్యక్షునిగా గా రామరాజు,ఉపాధ్యక్షులుగా సింధు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు, నెల్లూరు బాపట్ల పార్లమెంటు పరిధిలో ఒక్క యాదవునికి సీటు కేటాయిం చకపోవడం దారుణమని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు, జేఏసీ జిల్లా అధ్యక్షులు చిరుమామిళ్ల గోపి కృష్ణ యాదవ్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు రాష్ట్రంలో 15 శాతంగా ఉన్నటువంటి యాదవులకు జనాభా దామాషా ప్రకారం యాదవులకు సీట్లు కేటాయించకుండా చంద్రబాబు నాయుడు గారు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని అలాగే జరిగితే రానున్న ఎన్నికల్లో యాదవుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. జనసేన పార్టీని నమ్ముకుని మొదటి నుండి తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న యాదవులను విస్మరించటం ఏమిటని ప్రశ్నించారు. మూడు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో ఒక్క ఎమ్మెల్యే గాని ఒక ఎంపీ గాని కేటాయించకపోవడంలో చంద్రబాబు నాయుడు ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గతంలో ఎన్టీ రామారావు యాదవులకు అధిక ప్రాధాన్యత ఇస్తే నేటి చంద్రబాబు నాయుడు, రాజకీయంగా యాదవులను దెబ్బతీస్తున్నారని తెలిపారు. అధికార పార్టీ ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలోని కనిగిరి నియోజకవర్గాన్ని యాదవుల కేటాయిస్తే అలాగే నెల్లూరు పార్లమెంటు పరిధిలోని కందుకూరు నియోజకవర్గం యాదవులకు కేటాయిస్తే తెలుగుదేశం పార్టీ ఎందుకు యాదవులకు సీట్లు కేటాయించటం లేదని ప్రశ్నించారు. యాదవులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న తెలుగుదేశం పార్టీ ఒకసారి పునరాలోచించిన చేయాలని 2019 ఎన్నికల్లో కూడా యాదవులకు ఒక్క సీటు కేటాయించకపోవడం దారుణమని, ఇప్పుడు అదే విధానాన్ని అనుసరిస్తున్నారని అదే జరిగితే రానున్న ఎన్నికల్లో యాదవులు ప్రత్యామ్నాయ రాజకీయాల వైపు ఆలోచించే పరిస్థితులు వస్తున్నాయని తెలిపారు. ఆలు లేదు పోలు లేదు అప్పుడే గెలిచేయమని సంకలు గుద్దుకుంటున్న తెలుగుదేశం పార్టీకి యాదవ సరియైన గుణపాఠం చెబుతారని శ్రీనివాసులు గోపి కృష్ణ యాదవ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.